# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 387 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.05.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875



## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి







## కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు కవిత

### కేసీఆర్ కి నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లే




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 4**

తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలబెట్టడం తప్పా ?కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ – కవిత....

## కులగణనపై కేంద్రం కీలక నిర్ణయం



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 04**

రెండు దశల్లో దేశవ్యాప్తంగా కులగణన. వచ్చే ఏడాది అక్టోబర్ 1 నుంచి తొలిదశ కులగణన. 2027 మార్చి 1 నుంచి రెండో దశ కులగణన. తొలి దశలో ఉత్తరాఖండ్, జమ్మూకాశ్మీర్, లడాఖ్, హిమాచల్ ప్రదేశ్‌లో కులగణన

## జర్మనీలోని భారత రాయబార కార్యాలయంలో పనిచేస్తున్న ఓ మహిళ మోదీజీ గురించి ఓ పోస్ట్‌లో ఇలా వ్రాసింది.

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 4**

మాజీ ప్రధాని మౌనమోహన్ సింగ్ జర్మనీకి వచ్చినప్పుడు ఆయనతో పాటు ఆయన బంధువులు దాదాపు 40 మంది ఒచ్చారు. వారి బస కోసం మొత్తం 5 హెూటళ్లలో రూంస్ (అన్నీ ఫైవ్ స్టార్ హెూటల్స్) బుక్ చేయబడ్డాయి. బంధువులందరూ ప్రతిరోజు ఖరీదైన మాల్స్‌లో లక్షల రూపాయల విలువ చేసే బ్యాగులు వస్తువులు కొనుగోలు చేశారు. బిల్లులు మొత్తం స్టేట్ డిపార్ట్‌మెంట్ పేరుతో చిరిగిపోయేవి. మన్మోహన్ పర్యటన సాగినంత కాలం అది రోజూ జరిగేది. స్టేట్ డిపార్ట్‌మెంట్‌లోని మొత్తం భారతీయ-సిబ్బంది సేవకులు, వారందరి ముందు నృత్యం చేసి నట్లుండేది. మన్మోహన్‌జీ ఒక్కసారి కూడా రాయబార కార్యాలయానికి రాలేదు లేదా మమ్మల్ని కలవలేదు. తరువాత మోదీజీ జర్మనీకి రెండుసార్లు ప్రధానిగా వచ్చినప్పుడు మళ్లీ అదే పునరావృతం అవుతుందనే ఆలోచనతో సిబ్బంది అంతా అందుకు తగిన ఏర్పాట్లు చేయడానికి సన్నద్ధమయ్యారు. కానీ మోదీజీ.. బంధుసైన్యం లేకుండా ఒంటరిగా రావడం మా అందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఆయన భద్రత దృష్ట్యా హెూటల్‌లోని ఒక అంతస్తు మాత్రమే పూర్తిగా బుక్ చేయబడింది. మాల్స్‌లో షాపింగ్ లేదు. మోదీగారు ఫుల్ టైమ్ వర్క్ తో బిజీ ఉన్నారు. రాయబార కార్యాలయ సిబ్బంది చంచాగిరి చేయడానికి అనుమతిం చబడలేదు. సిబ్బంది ఎవరికి వారు కార్యాలయంలోని తమ రోజువారీ పనులను కొనసాగించారు. నిజానికి పర్యటనకు




సంబంధించిన మొత్తం డేటాను సేకరించి ఫైల్ ఫోల్డర్‌లో పెట్టే పనితో మూడు రోజులు ఇంటికి వెళ్లలేకపోయాం. మోదీ గారు బిజీ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ, కొంత సమయం కేటాయించి, రాయబార కార్యాలయానికి వచ్చి, పర్యటనను విజయవంతం చేసినందుకు అందరికీ క్రెడిట్ ఇచ్చారు మరియు అందరితో కలిసి ఒక కప్పు టీ తాగారు. ఇది ఒక గొప్ప వ్యక్తి పరిచయం! భారతీయ మిత్రులారా.. ఇన్నేళ్ల తర్వాత.. మీకు నిజాయితీగల ప్రధానమంత్రి లభించారు.. ఆయనను గౌరవించండి. ప్రతిసారీ మాతృదేశాన్ని, భారతీయుల్ని పనిగట్టుకు కించపరిచే ప్రతిపక్షాలను ఘోరపరాజయం పాలు చేసి.. గుణపాఠం నేర్పి దేశాన్ని కాపాడండి. భారత్ మాతా కీ జై నిజాయితీని ఇష్టపడే వ్యక్తులు మాత్రమే ఈ పోస్టును ఇష్టపడతారు......

## మున్సిపల్ ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధం

**వార్డుల విభజనకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల**
**రాష్ట్ర వ్యాప్తంగా 18 కొత్త మున్సిపాలిటీలు**
**5 కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పాటు**
**7 మున్సిపాలిటీల్లో సమీప గ్రామాలు విలీనం**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 4**

మున్సిపల్ ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. కొత్త మున్సిపాలిటీలలో వార్డుల విభజనకు కసరత్తు చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వార్డుల విభజనకు సంబంధించి నోటిఫికేషన్ మంగళవారం విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 18 కొత్త మున్సిపాలిటీలు, 5 కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పాటు కానున్నాయి. 7 మున్సిపాలిటీల్లో సమీప గ్రామాలు విలీనం అయ్యాయి. కొత్త మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో వార్డుల విభజన ప్రక్రియకు మున్సిపల్ శాఖ అధికారి శ్రీదేవి షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 21 వరకు వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులను ఆదేశించారు.

త్వరలో రిజర్వేషన్‌లు ఖరారు..

ప్రభుత్వం ఇప్పటికే గ్రామాల్లో, పంచాయతీల్లో వార్డుల విభజన, ఓటరు జాబితాను తయారు చేసింది. ఎంపీటీసీల విభజన, ఓటరు జాబితాను సిద్ధం చేసి ఎన్నికలకు సన్నద్ధమవుతోంది. త్వరలో ఎన్నికలకు అవసరమైన రిజర్వేషన్లు ఖరారు చేయనున్నట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో పట్టణాల్లోనూ వార్డుల విభజన చేపట్టడంతో ఆ తర్వాత ఓటరు జాబితా పూర్తికానుంది. అనంతరం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అధికారవర్గాలు చెబుతున్నాయి. పంచాయతీ, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ ఎన్నికలు పూర్తి కాగానే పట్టణ స్థానిక సంస్థల (మున్సిపల్) ఎన్నికలు నిర్వహించనున్నారు.




ఇందుకోసం యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికలు వరుసగా జరగనున్నాయి.

పునర్విభజన ఇలా..

కొహిర్, కేసముద్రం, అశ్వరావుపేట, స్టేషన్ ఘనపూర్, మద్దూర్, ఎదులాపురం, దేవరకద్ర, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, చేవెళ్ల, మొయినాబాద్, ములుగు, బిచ్కుంద, కల్లూరు, అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట మున్సిపాలిటీల్లో వార్డుల విభజన జరగనుంది. మహబూబ్ నగర్, మంచిర్యాల, కరీంనగర్, రామగుండం, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లు, నర్సంపేట, పరిగి, కొల్లాపూర్, ఆలేరు, బాన్సువాడ, జగిత్యాల, హాలియా మున్సిపాలిటీల్లో విలీనమైన ప్రాంతాల్లోనూ కొత్త వార్డులు ఏర్పాటు కానున్నాయి. కొత్త మున్సిపాలిటీల్లో వార్డుల విభజన తర్వాత జూన్ నెలాఖరు వరకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని భావిస్తోంది..

## ప్రజా భవన్ లో మంత్రి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిసిన ముందా కృష్ణ మాదిగ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 4**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు స్వీకరించినందుకు శాలువాతో సత్కరించిన మంత్రి సీతక్క

## ఇరాన్‌లో అదృశ్యమైన భారత యువకులు సేఫ్..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గత నెల ఇరాన్‌లో అదృశ్యమైన ముగ్గురు భారతీయ యువకుల ఆచూకీ లభించింది. దుండగుల చెరలో చిక్కుకున్న వారిని టెహ్రాన్ పోలీసులు సురక్షితంగా కాపాడి బయటకు తీసుకొచ్చినట్టు భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం 'ఎక్స్' వేదికగా అధికారికంగా ప్రకటించింది. ఉద్యోగాల ఆశతో మోసపూరిత వ్యక్తులు, గుర్తింపు లేని ఏజెన్సీల మాటలు నమ్మి, చట్టవ్యతిరేక మార్గాల్లో ఇతర దేశాలకు ప్రయాణించవద్దని ఈ సందర్భంగా ఇరాన్ రాయబార కార్యాలయం భారత యువతకు సూచించింది. ఇలాంటి అక్రమ ప్రయాణాల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. యువకులు అప్రమత్తంగా ఉండాలని, అధికారిక మార్గాల ద్వారానే విదేశీ ప్రయాణాలు చేపట్టాలని సూచించింది.




# రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి నిరుద్యోగి కి సాయం అందించాలి

## ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి. కుతుబ్



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నిరుద్యోగులకు ఇస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసిన ప్రతి నిరుద్యోగి కి రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందించాలని అఖిలభారత యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం.డి. కుతుబ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన అమరచింత మండల కేంద్రంలోని నాలుగో వార్డులో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా,కుతుబ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతను భీముల పేరుతో మధ్యపెడుతూ మోసం చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిరుద్యోగులకు ఇస్తానన్న రాజు యువ వికాసానికి అనేక కొర్రీలు పెట్టిందని ఆరోపించారు. లక్షా రెండు లక్షలు మూడు లక్షలు నాలుగు లక్షలకు దరఖాస్తు చేసుకున్న ప్రతినిధికి ఈ స్కీమ్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మొదటగా లక్ష మందికి ఇస్తామని జూన్ రెండవ తేదీని ప్రకటించి అది కూడా వాయిదా వేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరిని పరిగణలోకి తీసుకొని వారు దరఖాస్తు చేసుకున్న యూనిట్ ప్రకారం ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈఐవైఎఫ్ నాయకులు అనురాగ్, చేతన్, ఆదర్శ, తేజ, విశాల్ పాల్గొన్నారు.

# రైతును గెంటేసిన పోలీస్. సర్వత్రా విమర్శలు




**నిర్మల్ జిల్లా నివాస న్యూస్ జూన్4**

నిర్మల్ జిల్లా పాత ఎల్లాపూర్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఓ ఏఎస్ఐ అమానవీయంగా ప్రవర్తించారు. భూసమస్య చెప్పుకుందామని వచ్చిన ఓ వృద్ధ రైతును బయటకి గెంటేశారు. లైన్లో రాకుండా కాస్త ముందుకు వెళ్లాడని లాగేసినట్లు తెలుస్తోంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది. కారణమేదైనా అన్నదాతపై అలా ప్రవర్తించడం సరికాదని నెటిజన్లు విమర్శిస్తున్నారు. ఆయన వయసుకైనా గౌరవం ఇవ్వాల్సిందని పేర్కొంటున్నారు. ఏ ఎస్ ఐ. ని సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు.

# ప్రజాకవి, తెలంగాణ ఉద్యమనేత జయరాజ్ ను సన్మానించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్.

## అభినందనలు తెలిపిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





**నివాస్ న్యూస్ పాల్వంచ:**

ప్రజాకవి తెలంగాణ ఉద్యమ నాయకులు జయరాజ్ గారికి హైదరాబాదు పెరేడ్ గ్రౌండ్ లో ఉద్యమకారులకు ఇచ్చే నగదు బహుమతిని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా అవార్డ్ ని ,కోటి రూపాయల నగదు అందుకున్న సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సన్మాన సభలో జయరాజ్ ను కలెక్టర్ జీ.వి పాటిల్ తో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాకవి జయరాజును ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# వైసిపి గోబెల్స్ ప్రచారం మానుకోవాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అయినవిల్లి : కూటమి ప్రభుత్వంపై వైసిపి చేస్తున్న గోబెల్స్ ప్రచారాన్ని మానుకుని నిర్మాణాత్మకంగా వ్యవహరించటం నేర్చుకోవాలని పి.గన్నవరం నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్జోగేష్ బుధవారం ఒక ప్రకటనలో హితవు పలికారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అంతమై డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని పునరుద్ధరించే కృషిలో భాగస్వాములైన ప్రతిఒక్కరిని ఆయన అభినందించారు. తమ విజ్ఞతతో వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్‌ను సాధించిన రాష్ట్ర ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. హత్యా రాజకీయాలకు చరమగీతం పాడి ప్రజా ప్రభుత్వం స్థాపించబడిన ఈ రోజు రాష్ట్ర చరిత్రలో ప్రత్యేకంగా మిగిలిపోతుందని అన్నారు. వెన్నుపోటులు వైసిపికి వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. తమ నిరంకుశ వైఖరి కారణంగా జగన్ పార్టీ ప్రతిపక్ష హెూదాను సైతం కోల్పోయిందని ఆరోపించారు.


# హైదరాబాద్ ఎర్రగడ్డ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి దామోదర



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 04**

రోగులకు అస్వస్థత ఘటనపై ఆరా తీసిన మంత్రి ఆసుపత్రి సూపరిండెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి దామోదర రాజనరసింహ ప్రస్తుతం 74 మంది పేషంట్లు కోలుకున్నారు. 18 మందికి ఉస్మానియాలో చికిత్స అందిస్తున్నాం. డైట్ కాంట్రాక్టర్ కాంట్రాక్టు రద్దు చేశాం. ప్రజల వైద్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఏ స్థాయి ఉద్యోగులైనా చర్యలు తీసుకుంటాం. ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నాం

# డిప్యూటీ సీఎం పవన్‌తో మాట్లాడిన సీఎం చంద్రబాబు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 4**

కడప మహానాడు నిర్వహణపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చ. గతంలో మహానాడు అంటే.. వేడికి చొక్కాలు తడిచిపోయేవి. ఈసారి మహానాడు ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. కూటమి పట్ల ప్రజాసానుకూలతను మహానాడు చాటింది సీఎం చంద్రబాబు

# బెంగళూరు చిన్నస్వామి స్టేడియం దగ్గర తొక్కిసలాట దురదృష్టకరం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 4**

అభిమానులను అదుపు చేయలేకపోయాం. మృతులకు కుటుంబాలకు క్షమాపణ చెబుతున్నా డిప్యూటీ సీఎం డికే శివకుమార్

# రాక్షస పాలన ముగించి ఏడాది గడిచింది

## రాష్ట్రంలో సుపరిపాలన ప్రారంభమై కూడా సంవత్సరం అయింది






**నంద్యాల జిల్లా నివాస్ న్యూస్ జూన్ 4**

సుపరిపాలన మొదలై ఏడాది కార్యక్రమాన్ని బుధవారం నంద్యాలలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రక్కన పి.ఎ.వీ.కాంప్లేక్స్ నందు గల జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేనా పార్టీ నాయకులు రాచమడుగు చందు, సుందర్ ఆధ్వర్యంలో జనసైనికులు,వీర మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో జనసేనా పార్టీ వీరమహిళలుసంతోషం వ్యక్తం చేస్తు ముగ్గులు వేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు రాచమడుగు చందు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాక్షస పాలన ను కొనసాగించిందని కానీ ప్రజలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కు ఆదరించి పట్టం కట్టారు.అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టో కు సంబంధించి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటుంది. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం మరింత మెరుగైన సుపరిపాలను అందించి ప్రజలందరినీ అన్ని విధాల ఆదుకుంటుందని ఈ సందర్భంగా రాచమడుగు తెలిపారు. నిన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెనాలికి వెళ్లి రౌడీలకు మద్దతుగా వారికి సానుభూతి తెలిపేందుకు పోవడం చాలా హేయమైన చర్య అని ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారు.యువకులను ఏ విధంగా మభ్యపెడుతున్నారు అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సంజీవ రాయుడు,రాచమడుగు రాంబాబు జనసైనికులు శివ శేఖర్,రాజు,చిన్నా, పార్టీ వీర మహిళలు రాచమడుగు లక్ష్మీదేవి, జ్యోతి,మల్లేశ్వరి,ఆశాఉషా,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారం చేయడం బి ఆర్ ఎస్ బీజేపీ నాయకులు మానుకోవాలి

## ఇందిరమ్మ ఇండ్ల లో అనర్హులు గా ఎవరైనా ఉంటే వారిపై జిల్లా కలెక్టర్ కి, ఎంపీడీఓ కి పిర్యాదు చేయండి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 4**



పార్టీ లకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు లభిస్తాయి. కొన్ని రాజకీయ పార్టీ ల నాయకులు చెప్పే మాటలను అర్హులు అయినా ప్రజలు ఎవ్వరు నమ్మొద్దు.. విడుతల వారికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకున్న నిర్ణయం ప్రతి పేదవాడు ఇల్లు కట్టుకోవాలి అనే ఉద్యేశం తో ప్రతి నియోజకవర్గం లో మొదటి విడుత గా 3500 ఇండ్ల నిర్మాణం చేసుకొనే విధంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అనౌన్స్ చేయగా ప్రభుత్వ అధికారులచే ఎంక్వైరి చేసి అర్హులను గుర్తించి వారికీ ఇండ్ల పట్టాలను ఇందిరమ్మ కమిటీ చే పంచడం జరుగుతుంది మొదటి విడుతలో మంజూరు కానీ ప్రజలకు రెండవ విడుతలో అవుతుంది కచ్చితంగా అర్హులు అయ్యి ఉండి కట్టుకునే ప్రతి కుటుంబం కు ఇందిరమ్మ ఇండ్ల మంజురు జరుగుతుంది అని తెలియజేస్తూ ఒక్కటే సారి అందరికి రావు అని దీన్ని ప్రజలందురు గమనించాలి ఇండ్లు ఇపిస్తాం అని ఎవరైనా మోసపూరిత వ్యక్తులు అంటే వాళ్ళను నమ్మకుండా వారిని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి అని వివరిస్తూ అదేవిధంగా మొదటి విడుతలో ఇండ్లు రాని వాళ్లకు రెండవ విడుతలో మంజూరు అవుతాయి ఏ ఒక్కరూ కూడ నిరాశ చెందక, బాధ పడకుండా సి ఆర్ ఎస్ బీజేపీ, నాయకుల మాటలు నమ్మి మోసపోకుండా ఉండాలి అని పార్టీలకు అతీతంగా కచ్చితంగా అర్హులకే ఈ పథకం వర్తిస్తుంది అని తెలుపుతూ అనర్హులకు ఎవరికీ అయినా వస్తే జిల్లా కలెక్టర్ కి, మండల ఎంపీడీఓ పిర్యాదు చేయాలి అంతే కానీ ప్రభుత్వం మీద బట్ట కాల్చి మీద వేయొద్దు అని అదేవిధంగా గత పదేండ్ల బి ఆర్ ఎస్ పాలనా లో ఊరుకోక 10 ఇండ్ల ను కూడ ఇవ్వలేదు, నిరుద్యోగ యువత నిరుద్యోగ భృతి ఇవ్వలేదు, ఇంటికోక ఉద్యోగం ఇవ్వలేదు అనే విషయం ను ఎవ్వరు మర్చిపోవద్దు అని ఇందిరమ్మ పాలనా లో ప్రతి నియోజకవర్గం లో 3,500 ఇండ్ల ను మొదటి విడుతలో రాష్ట్రంలో 4,16,500 ఇండ్ల ను మంజూరు చేశారు నిరుద్యోగ యువత కోసం బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో పదేండ్లు ఇవ్వని ఉద్యోగం లు ఏడాది పాలనా లో ప్రజా ప్రభుత్వం లో రిక్రుమెంట్ చేశారు అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకం తో కొంత మేరకు యువత కు చేయూత ఉంటుంది అని అర్హులు అయినా ప్రతి కుటుంబం కు పార్టీ లతో అతీతంగా కచ్చితంగా న్యాయం జరుగుతుంది అర్హులు అయినా ప్రతి కుటుంభానికి సంక్షేమ పథకాలు లభిస్తాయి అని తెలియజేస్తున్నాము

# ఇందిరమ్మ పాలనా లో అర్హులు అయినా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తుంది...

## విడుతల వారీగా అర్హులందరికీ ఇండ్లను ఇస్తాం



మండపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 4

ఇండ్లను, రాజీవ్ యువ వికాసం పథకాలను ఇపిస్తాం అని చెప్పుకొని తిరిగే వ్యక్తుల మాటలు ఎవ్వరు నమ్మొద్దు. ప్రతి సంక్షేమ పథకం ను ప్రభుత్వ అధికారులచే ఎంక్వైరి చేపించి అర్హులకే సంక్షేమ పథకాలు... బి.ఆర్.ఎస్.బి.జె.పి నాయకుల మాటలను ప్రజలు ఎవ్వరు నమ్మొద్దు.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచే ప్రభుత్వం.. మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి.. రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ సంక్షేమ పథకం లో ఒకటి ఇందిరమ్మ ఇల్లులను మొదట విడుత గా ప్రతి మండలం లో ఒక గ్రామాన్ని పైలేట్ ప్రాజెక్టు క్రింద ఆదర్శ గ్రామం ను తీసుకొని ఇండ్లు నిర్మాణం చేస్తున్నారు అదేవిధంగా రెండో విడుత గా మన మంగపేట మండలం లో పార్టీ లకు అతీతంగా అర్హులు అయినా సుమారుగా 583 ఇండ్ల ను రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ కమిటీ చే ప్రొసీడింగ్స్ (ఇండ్ల పట్టాలను) ఇవ్వడం జరుగుతుంది మూడు, నాలుగు విడుతల్లో కూడ ఇండ్ల పంపణీ కార్యక్రమం ఉంటుంది కావున మొదటి, రెండవ, విడుతల్లో రానీ ప్రజలు ఎవ్వరు కూడ మాకు రాలేదు, రాదు అని నిరాశకు గురి కావొద్దు దిగులు చెందొద్దు అని తెలియజేస్తూ మంత్రి సీతక్క గారి చొరవ తో అర్హత కలిగిన ప్రతి కుటుంభానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే దిశ గా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుంది అని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ తరుపున తెలుపుతున్నాం.

## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి




**ములుగు నివాస్ న్యూస్ జూన్ 4**

బుధవారంరోజు ములుగు మండలంలోని డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో వెంకటాపురం మండల వాస్తవ్యులు మామిడిపెల్లి నీలమ్మ – ఐలయ్య కుమారుడు రమేష్– అనూష వివాహ మహోత్సవ వేడుకకు హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయరాం నాయక్, ఎండి తస్లీమా మమ్మద్, బైకని సాగర్, ఎండి నాజర్ ఖాన్, సాగర్, నునావత్ రాజశేఖర్, పి ఆర్ ఓ అన్న తిరుపతి, తదితరులు పాల్గొన్నారు...

## గోవధను నిషేధం

**వినుకొల్లు చక్రవర్తి ఏటూరు నాగారం మండల అధ్యక్షులు**



**ఏటూరు నాగారం మండలం నివాస్ న్యూస్ జూన్ 4**

గోవులను, ఒంటెలను ఈ వచ్చే బక్రీద్ పండుగకు ఎలాంటి మాంసాన్ని విక్రయించరాదని బిజెపి మండల అధ్యక్షుడు చక్రవర్తి కోరారు. హిందువులు గోవులను దేవతలుగా పూజించే వాటిని వధించి హిందూ ధర్మానికి భంగం కలిగించే విధంగా చేయడం మంచిది కాదన్నారు. కొంతమంది వ్యాపారులు ఆవులను ఒంటెలను మాంసాన్ని విక్రయించడం జరుగుతుందని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరామన్నారు. గ్రామాల్లో ఎక్కడ కూడా గోవధ జరిగితే బిజెపి నాయకులకు సమాచారం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కర్నే సంపత్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యం మండల బీజేవైఎం అధ్యక్షులు వెయ్యల రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## గుడిగండ్ల గ్రామంలో సిసి కెమెరాల అవగాహన సదస్సు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. అయ్యప్ప ఎంటర్ప్రైజెస్ సెక్యూరిటీ సిస్టం వారి ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు అవగాహన సదస్సులో పాల్గొన్న మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి కాంత్ రెడ్డి మక్తల్ నియోజకవర్గం గుడిగండ్ల గ్రామంలో అయ్యప్ప ఎంటర్ప్రైజెస్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన మక్తల్ స్థానిక ఎస్సై భాగ్యలక్ష్మి కాంత్ రెడ్డి మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరా ఏర్పాటు తప్పనిసరి అని ఒక్క కెమెరా 100 మందితో సమానమని ప్రస్తుత కాలంలో గ్రామాల్లో పట్టణాల్లో శాంతిభద్రతలు కాపాడటంలో దొంగతనాలు తగ్గించడంలో అవి ఎంతగానో ఉపయోగపడతావని సీసీ కెమెరాల ద్వారా 50% నేరాలను అదుపు చేస్తున్నట్లు మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. వాటి ఏర్పాటుకు గ్రామ సభ్యుడు పి. తిరుపతయ్య ముందుకు రావడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుదర్శన్ రెడ్డి పూజారి కురుమయ్య పి. మల్లప్ప కావలి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## రీల్స్ చేస్తుండగా విషాదం ఆరుగురు అమ్మాయిలు మృతి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 4**

ఒకప్పుడు టిక్‌టాక్ రీల్స్‌కు విపరీతమైన క్రేజ్ ఉండేది. టిక్‌టాక్‌లో ఫేమస్ కావాలన్న ఉద్దేశ్యంతో చాలా మంది పిచ్చి పిచ్చి పనులు చేసేవారు. ఈ నేపథ్యంలోనే ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన వారు కూడా ఉన్నారు. ప్రతీ నిత్యం ఏదో ఒక న్యూస్ టిక్‌టాక్ విషాదాల గురించి వచ్చేది. టిక్‌టాక్ దేశంలో బ్యాన్ అయిన తర్వాత.. ఆ స్థానాన్ని ఇన్‌స్టాగ్రామ్ తీసుకుంది. ఇన్‌స్టాలో ఫేమస్ అవ్వాలని చిన్న పిల్లల దగ్గరినుంచి ముసలి వాళ్ల దగ్గరి వరకు ప్రమాదకర విన్యాసాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా, ఓ ఆరుగురు అమ్మాయిలు ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ వీడియో చేస్తుండగా ప్రమాదానికి గురయ్యారు. నదిలో మునిగి చనిపోయారు. ఈ సంఘటన ఉత్తర ప్రదేశ్‌లో మంగళవారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ఉత్తర ప్రదేశ్, ఆగ్రా సమీపంలోని నగ్లా స్వామి గ్రామానికి చెందిన ఆరుగురు అమ్మాయిలు రీల్స్ వీడియో తీయడానికి యమునా నది దగ్గరకు వెళ్లారు. నది వారి ఇళ్లకు 800 మీటర్ల దూరంలోనే ఉంది.

ఆ ఆరుగురు అమ్మాయిలు ఒకరి చెయ్యి ఒకరు పట్టుకుని నదిలోకి దిగారు. వీడియో తీసుకుంటూ ఉన్నారు. అనుకోని విధంగా ఓ అమ్మాయి లోతుగా ఉన్న ప్రదేశంలోకి వెళ్లింది. నీటిలో మునిగిపోతూ ఉంది. ఇది గమనించిన మిగిలిన వాళ్లు ఆమెను రక్షించడానికి ప్రయత్నించారు. వారు కూడా నీటిలో మునిగిపోయారు. అక్కడే ఉన్న ఓ ఇద్దరు అబ్బాయిలు వారిని రక్షిద్దామని అనుకున్నారు. వారి వల్ల కాలేదు. దీంతో ఆరుగురు అమ్మాయిలు నీటిలో కొట్టుకుపోయారు. విషయం తెలుసుకున్న బంధువులు, గ్రామస్తులు, పోలీసులు నది దగ్గరకు చేరుకున్నారు.

నీటిలో కొట్టుకుపోయిన వారి కోసం గాలించారు. సంఘటన జరిగిన ప్రదేశం నుంచి 1.5 కిలోమీటర్ల దూరంలో ఆరుగురు దొరికారు. వారిలో నలుగురు అప్పటికే చనిపోయి ఉన్నారు. మిగిలిన ఇద్దర్నీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. డాక్టర్లు సీపీఆర్ చేయటంతో బతికారు. అయితే, కొన్ని గంటల తర్వాత వారు కూడా చనిపోయారు. చనిపోయిన వారిలో ముస్కాన్ అనే అమ్మాయికి కొన్ని రోజుల క్రితమే నిశ్చితార్థం అయింది. నవంబర్ నెలలో పెళ్లి ఉంది. ఇంతలోనే ఇలా జరిగింది. ఈ ఆరుగురు అమ్మాయిలు ఒకే కుటుంబానికి చెందిన వారు. అక్కాచెల్లెళ్లు అవుతారు. వీరి మృతితో కుటుంబంతో పాటు గ్రామంలోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి..

## పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం..




**ఉమ్మడి కడప జిల్లా జూన్, 04 నివాస్ న్యూస్ ప్రతినిధి:-.**

కడప పట్టణం నందు శ్రీ విజయ సేవా సమితి అనాధ ఆశ్రమంలో 50 మందికి అనాధలకు వృద్ధులకు వాస్తవులు నంది మండలంలో నివసిస్తున్న పివి ప్రసాద్ పసుపులేటి పివి సుధాకర్ పసుపులేటి తన తండ్రి కీర్తి శేషులు పసుపులేటి బ్రహ్మం రిటైర్డ్ టీచర్ జ్ఞాపకర్తం పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేయడం జరిగినది ఫౌండేషన్ ట్రస్ట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మాట్లాడుతూ ఇలానే ప్రతి సంవత్సరం కూడా వారు పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు అలానే ఇంకా ఎంతో మంది పేదలకు పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా అవసరమైన సేవలు అందిస్తున్నామని ఎంతోమందికి సేవచేసే అదృష్టం ఇలా రావడం చాలా సంతోషమని ట్రస్టు ఆర్గనైజేషన్ సెక్రటరీ పసుపులేటి వినోద్ తెలిపారు శ్రీ విజయ సేవ సమితి నిర్వాహకుడు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులకు సహకరించిన పివి ప్రసాద్ పసుపులేటి పివి సుధాకర్ పసుపులేటి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫస్ట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ పసుపులేటి వినోద్ పివి ప్రసాద్ పసుపులేటి పివి సుధాకర్ పసుపులేటి అడ్వకేట్ పొలిమేర మహేంద్ర కుమార్ జిటి కుమార్ పసుపులేటి శ్రీనివాసులుపసుపులేటి శ్రీనివాసులుశామీర్ బాషా చిన్న వీరయ్య ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## సాగులో డ్రోన్‌లు వినియోగించుకోవాలి

ఉప్పలగుప్తం : రైతులు వరి సాగులో డ్రోన్ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని కేంద్ర వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ (ఎన్ఐఆర్‌సిఎ) ప్రధాన శాస్త్రవేత్త కె.రాజశేఖరరావు సూచించారు. వికసిత్ కషి సంకల్ప అభియాన్‌లో భాగంగా బుధవారం నంగవరం రైతు సేవా కేంద్రంలో ఖరీఫ్ సాగుపై డ్రోన్‌ల వినియోగంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు పిఎం కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, జాతీయ తేనెటీగల పెంపకం, జాతీయ ఆహార భద్రతా మిషన్ తదితర పథకాల ప్రయోజనాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సంజరు, మాధవన్, జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకుడు ఎ.రాజశేఖర్, వ్యవసాయ శాఖ ఎడి ఎం.ఎ.షంషీ, మండల వ్యవసాయాధికారి జి.కుమార్‌బాబు, వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు జిన్నూరి వెంకటేశ్వరరావు, సన్నవిల్లి సర్పంచ్ చిక్కం పెదబాబు, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, నీటి సంఘం ఉపాధ్యక్షులు ఆకుల వెంకటరెడ్డి నాయుడు, రైతు నాయకులు జిన్నూరి వాసు, అరిగెల నరేష్, చీకట్ల భైరవస్వామి, రైతులు పాల్గొన్నారు.

# అక్రమ పాస్ బుక్కులు రద్దు చేయాలి..!

### రిజర్వ్ ఫారెస్ట్ భూమి గిరిజనులకే ఇవ్వాలి!
### వెంకటాపురం మండలంలో షెడ్యూల్ - 5
### చట్టాలకు వ్యతిరేకంగా రెవెన్యూ అధికారుల దౌర్జన్యం



**ములుగు జిల్లా, నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 4**

నూగు రు వెంకటాపురం మండలం నకిలీ విత్తనాలు సరఫరా చేసి ములుగు జిల్లాలోని వెంకటాపురం వాజేడు మండలంలో వేలమంది రైతుల ను మోసం చేసి కొంతమంది సావుకు కారణమైన గొడవర్తి నరసింహ మూర్తి ముడుంబా శ్రీనివాస్ మీద పీడియాక్ ట్ కేసు నమోదు చేయాలని నష్టపరిహారం ఇన్సూరెన్స్ లక్ష రూపాయలను రైతులకు పంపిణీ చేయాలని , మరికాల గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నం. 9లో ఉన్న మరిజర్వ్ ఫారెస్ట్ ఏడ్చర్ల పల్లి రోడ్డు ప్రక్కల ఉన్న (జీడి మామిడి కూ పు) భూముల్లో చట్ట విరుద్ధంగా అడవి నరికి, ఏజెన్సీ ట్రైబల్ చట్టాలకు, షెడ్యూల్–5 నిబంధనలకు వ్యతిరేకంగా గిరిజనుల భూమిని అక్రమంగా ఆక్రమించారని న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. గిరిజనేతలు గొడవర్తి నరసింహమూర్తి, ముడుంబా శ్రీనివాస్ తమ బినామీ పేర్లపై రెవెన్యూ అధికారులు మంజూరు చేసిన నకిలీ పాస్‌బుక్‌లు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ములుగు కలెక్టర్ దివాకర్‌లకు వినతిపత్రాలు పంపినట్టు పిట్టా తెలిపారు. అక్రమంగా భూకబ్జా చేసిన పాస్‌బుక్‌లు ప్రభుత్వం రద్దు చేసి, ఆ భూములను మళ్లీ ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకుని గిరిజన అభివృద్ధికి, రైతులకు పునర్వితరణకు ఉపయోగించాలన్నారు. సమర్థవంతమైన ప్రజా సంక్షేమ పథకాల అమలుకు ఈ భూములు ఉపయోగపడతాయని చెప్పారు. చిరుతపల్లి గ్రామంలో ఏప్రిల్ 5న పర్యటించిన నేషనల్ ఎస్‌టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ కూడా జిల్లా అధికార యంత్రాంగాన్ని ఈ భూములపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినా, ఇప్పటికీ ఎటువంటి ప్రయోజనం ప్రజలకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. “రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, హైకోర్టు, సుప్రీంకోర్టుల వరకు పోరాటం కొనసాగించి ఈ ఫేక్ ఫాబ్రికేటెడ్ పాస్‌బుక్‌లను రద్దు చేయిస్తాం” అంటూ పిట్టా శ్రీనివాసరెడ్డి ధృఢంగా చెప్పారు.

## 11 లక్షల సబ్‌స్క్రైబర్లున్న యూట్యూబర్‌కు షాక్.. గూఢచర్యం కేసులో అరెస్ట్!

### పంజాబ్‌లో ప్రముఖ యూట్యూబర్ జస్బీర్ సింగ్ అరెస్ట్
### జ్యోతి మల్హోత్రాతో సంబంధాలున్నట్లు వెల్లడి
### జస్బీర్ ఆర్థిక లావాదేవీలు, కార్యకలాపాలపై ఆరా




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 4**

సోషల్ మీడియాలో సంచలనాలు సృష్టిస్తూ లక్షలాది మంది ఫాలోవర్లను సంపాదించుకున్న ప్రముఖ యూట్యూబర్ ఇప్పుడు గూఢచర్యం ఆరోపణలతో కటకటాల పాలయ్యాడు. పంజాబ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. యూట్యూబ్‌లో 11 లక్షల మంది (1.1 మిలియన్) సబ్‌స్క్రైబర్లు కలిగిన జస్బీర్ సింగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతనిపై గూఢచర్యం ఆరోపణలు నమోదయ్యాయి. పంజాబ్‌కు చెందిన జస్బీర్ సింగ్ తన యూట్యూబ్ ఛానల్ ద్వారా విశేష ప్రజాదరణ పొందాడు. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తూ గూఢచర్యానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై పంజాబ్ పోలీసులు జస్బీర్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. గూఢచర్యం ఆరోపణలతో అరెస్ట్ అయిన జ్యోతి మల్హోత్రాతో జస్బీర్ సింగ్‌కు సంబంధాలున్నట్లు కూడా పోలీసులు గుర్తించారు. ఈ కోణంలో కూడా దర్యాప్తు ముమ్మరం చేశారు. జస్బీర్ సింగ్ కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, ఎవరెవరితో సంబంధాలు కొనసాగిస్తున్నాడనే విషయాలపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు. భారీ సంఖ్యలో ఫాలోవర్లు ఉన్న ఒక యూట్యూబర్ ఇలా గూఢచర్యం ఆరోపణలతో అరెస్ట్ కావడం సోషల్ మీడియా వర్గాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. జస్బీర్ సింగ్ ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్నాడు. విచారణ పూర్తయితే మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## 18 ఏళ్లకు నెరవేరిన కల ఐపీఎల్ 2025 విజేత బెంగళూరు ఫైనల్లో పంజాబ్‌కు నిరాశ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 4**

ఐపీఎల్ 2025 టైటిల్ ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గెలుచుకుంది. మంగళవారం (జూన్ 3) అహ్మదాబాద్ వేదికగా పంజాబ్ కింగ్స్ తో జరిగిన ఫైనల్లో 6 పరుగుల తేడాతో విజయం సాధించి తొలిసారి ఐపీఎల్ టైటిల్ గెలుచుకుంది. నరేంద్ర మోడీ స్టేడియంలో ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మెగా ఫైనల్లో గెలిచి ఆర్సీబీ తమ ఐపీఎల్ ట్రోఫీ కలను నెరవేర్చుకున్నారు. ఛేజింగ్ లో ఆర్సీబీ బౌలర్లు ఒత్తిడిలో అద్భుతంగా రాణించడంతో ఈ విజయం సాధ్యమైంది. 17 ఏళ్లుగా ఎదురు చూసిన ట్రోఫీ 18వ ప్రయత్నంలో సాధించి తమ కప్ కళను నెరవేర్చుకున్నారు. మొదట బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్ 7 వికెట్లకు 184 పరుగులకు పరిమితమైంది. 191 పరుగుల లక్ష్య ఛేదనలో పంజాబ్ కు ఓపెనర్లు మంచి ఆరంభం ఇచ్చారు. తొలి వికెట్ కు 43 పరుగులు జోడించారు. అయితే ఇన్నింగ్స్ 5 ఓవర్ లో హేజల్ వుడ్ వేసిన షార్ట్ డెలివరీకి పుల్ షాట్ ఆడాలని చూసిన ప్రియాంష్ ఆర్య మిడ్ వికెట్ మీదుగా ఆడి సాల్ట్ కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. తొలి 6 ఓవర్లలో 55 పరుగులు చేసి పంజాబ్ పర్వాలేదనిపించింది. పవర్ ప్లే తర్వాత ప్రభ్ సిమ్రాన్ సింగ్, ఇంగ్లిస్ ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లారు. రెండో వికెట్ కు 29 పరుగులు జోడించిన తర్వాత సిమ్రాన్ సింగ్ 26 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఔటయ్యాడు. ఇన్నింగ్స్ 10 ఓవర్లో షెపర్డ్ దిమ్మ తిరిగే షాక్ ఇచ్చాడు. శ్రేయాస్ అయ్యర్ ను ఒక పరుగుకే పెవిలియన్ కు పంపి మ్యాచ్ ఆర్సీబీ వైపుకు లాగాడు. ఇక్కడ నుంచి పంజాబ్ పతనం స్టార్ట్ అయింది. ఏ దశలోనూ విజయం దిశగా పయనించలేదు. ఒత్తిడిలో వరుస విరామాల్లో వికెట్లు కోల్పోతూ వచ్చింది. క్రీజ్ లో ఉన్నత సేపు మెరుపులు మెరిపించి జోస్ ఇంగ్లిస్ 13 ఓవర్లో కృనల్ పాండ్య ఔట్ చేయడంతో పంజాబ్ ఒత్తిడిలో పడిపోయింది. ఆడుకుంటాడనుకున్న మార్కస్ స్టోయినిస్, ఓమార్జాయి సింగిల్ డిజిట్ కే పెవిలియన్ కు చేరారు. ఓ వైపు శశాంక్ సింగ్ మాత్రం పంజాబ్ జట్టును గెలిపించడానికి తెగ కష్టపడ్డాడు. చివరి వరకు క్రీజ్ లో ఉన్నప్పటికీ అప్పటికే కొట్టాల్సిన రన్ రేట్ ఎక్కువగా ఉండడంతో విజయానికి కొద్ది దూరంలో ఆగిపోయింది. ఆర్సీబీ బౌలర్లలో కృనాల్ పాండ్య, భువనేశ్వర్ కుయిమర్ తలో రెండు వికెట్లు తీసుకున్నారు. హేజల్ వుడ్, షెపర్డ్, యష్ దయాల్ తలో వికెట్ తీసుకున్నారు. అంతక ముందు మొదట బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగుల భారీ స్కోర్ చేసింది. జట్టులో ప్రతి ఒక్కరూ కూడా సమిష్టిగా ఆడి జట్టు భారీ స్కోర్ చేయడంలో సహకరించారు. 43 పరుగులు చేసిన కోహ్లీ టాప్ స్కోరర్ గా నిలిచాడు. పంజాబ్ బౌలర్లలో కైల్ జెమీసన్, అర్షదీప్ తలో మూడు వికెట్లు పడగొట్టాడు. ఓమార్జాయి, చాహల్, విజయ్ కుమార్ వైశుక్ తలో వికెట్ తీసుకున్నారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు తొలి ఓవర్ నుంచే ఇన్నింగ్స్ ను దూకుడుగా ఆరంభించింది. అర్షదీప్ వేసిన తొలి ఓవర్ లో 13 పరుగులు రాబట్టింది. అయితే రెండో ఓవర్లోనే ఆర్సీబీకి షాక్ తగిలింది. జెమీసన్ బౌలింగ్ లో భారీ షాట్ కు ప్రయత్నించి సాల్ట్ (16) ఔటయ్యాడు. ఈ దశలో మయాంక్ అగర్వాల్, విరాట్ కోహ్లీ పవర్ ప్లే లో జాగ్రత్తగా ఆడుతూ 55 పరుగులు రాబట్టారు. పవరే ప్లే తర్వాత భారీ షాట్ కు ప్రయత్నించి మయాంక్ (24) చాహల్ బౌలింగ్ లో వెనుదిరిగాడు. పటిదార్, కోహ్లీ స్వల్ప భాగస్వామ్యాన్ని నిర్మించి జట్టు స్కోర్ ను కాస్త ముందుకు తీసుకెళ్లారు. పటిదార్ (26) ఉన్నంత సేపు వేగంగా ఆడి ఔటైనా కోహ్లీ, లివింగ్ స్టోన్ మరో స్వల్ప భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టుకు పటిష్ట స్థితికి చేర్చే ప్రయత్నం చేశారు. అయితే 43 పరుగులు చేసి కోహ్లీ ఔట్ కావడంతో మ్యాచ్ పై పంజాబ్ పట్టు బిగించినట్టు కనిపించింది. ఈ దశలో జితేష్ మెరుపులు మెరిపించాడు. కేవలం 10 బంతుల్లోనే 24 పరుగులు చేసి దూకుడు చూపించాడు. చివర్లో కీలక దశలో వికెట్లు చేజార్చుకున్నప్పటికీ పంజాబ్ ముందు 191 పరుగుల లక్ష్యాన్ని ఉంచగలిగింది. చివరి ఓవర్లో అర్షదీప్ మూడు వికెట్లు తీసి బెంగళూరు స్కోర్ 200 పరుగులు చేయకుండా అడ్డుకున్నాడు.

# ప్రైవేటు పాఠశాలలు కళాశాలల ఫీజులు నియంత్రించాలి

-నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్



**పటాన్ చేరు: జూన్ 4 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

ప్రైవేటు కళాశాలు, పాఠశాలల్లో ఫీజులను కట్టడి చేయాలని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది డొనేషన్ అడ్మిషన్ పేరుతో ప్రవేటు పాఠశాలలు కళాశాలలు విద్యార్థుల తల్లితండ్రులనుండి విపరీతమైన డబ్బులు వసూలు చేసి చదువును వ్యాపారంగా మర్చుతున్నారని ఫీజులు యూనిఫాం పుస్తకాల పేరొతో మోయలేని ఆర్థికభారాన్ని మోపుతున్నారని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తు ఎవరికి వారు రాసుకున్న చట్టాన్ని అమలు చేస్తున్నారని విద్యా సంవత్సరం ప్రారంభం కావస్తున్న ఫీజుల నియంత్రణ పై ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయపోవడం దురదృష్ఠకరమని మెట్టుశ్రీధర్ అన్నారు ప్రవేటు పాఠశాలలు ఇష్టారీతిన ఫీజులు పెంచుతూ లాభార్జన చేస్తున్నాయని విద్యను వ్యాపారంగా మారిస్తే దేశభవిష్యత్ ప్రమాదంలో పడుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిచి విద్యాహక్కు చట్టాన్ని అమలుపరిచి ప్రవేటు కళాశాలలను పాఠశాలలను కట్టడి చేయాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది.

# మిడ్డే మీల్స్ నిర్వహకులకు శిక్షణ



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మండపేట, అంబాజీపేట : ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక నిర్వహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక, విద్యాశాఖ అధికారులు సూచించారు. బుధవారం స్థానిక జడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో మిడ్డే మీల్స్ పథకం నిర్వహకులు, సహాయ కులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రం అధికారి వెంకట్రావు వంట చేసే సమయంలో జరిగే అగ్ని ప్రమాదాలు, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. మధ్యాహ్న భోజన పథక నిర్వహణపై ఎంఇఒ సిహెచ్వి. సోమిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ చెల్లాయమ్మ, హెచ్ఎం ఎం.వెంకట్రాజు, ఆశ కార్యకర్తలు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. అలాగే అంబాజీపేట మండలంలో మిడ్డే మీల్స్ నిర్వహకులకు వంటల తయారీపై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఇఒ-2 మోకా ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.సురేష్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు పరిశుభ్రత పాటించి రుచికరమైన వంటకాలు తయారు చేయాలని ఆదేశిం చారు. స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కెఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ పోషక విలువలు కాపాడుకుంటూ కూరలు తయారు చేయాలని అన్నారు. కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బొరుసు వీర వెంకట సుబ్రహ్మణ్యం పాల్గొని గార్డెన్ ఉన్న ప్రతి పాఠశాలకు రూ.5 వేలు చొప్పున ఆయా పాఠశాల హెచ్ఎంలకు అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది ఎం.బలరాం, శ్రీనివాసు వంట తయారీలో గ్యాస్ ఉపయోగించే సమయంలో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వంటల పోటీల్లో విజేతలైన ముగ్గురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ హెచ్ఎం ఫణికుమార్, ఉన్నత పాఠశాల హెచ్ఎం బి.అప్పారావు, ఎంఎస్ఆర్. మూర్తి పాల్గొన్నారు.

# డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్....






హనుమకొండ జిల్లా జూన్ 4 నివాస్ న్యూస్ ప్రతినిధి:- డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ జిల్లా ఇన్చార్జి మోహన్ నాయక్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యూత్ అధ్యక్షులు కరంతోట్ తిరుపతి మొదలైన జిల్లా నాయకులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు డాక్టర్ గా ప్రజలకు సేవలు అందిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న ఉద్యమ కెరటం జాతి అభ్యున్నతి కొరకు బార్నిశలు కష్టపడుతూ నిరంతర సేలందిస్తూ ప్రభుత్వ వైద్యాధికారులు మరియు ప్రభుత్వ వైద్యుల సంఘ రాష్ట్ర నాయకులు గిరిజన లంబాడి లైవ్ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులుగా అహర్నిశలుగా కృషి చేస్తూ ప్రజల కోసమే అనునిత్యం సేవలందిస్తున్న డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి లావుడియా పల్లవి రాజు నాయక్ అజ్మీర వెంకటేష్ భూక్య మోహన్ నాయక్ కరంతోట్ తిరుపతి నాయక్ సుమన్ నాయక్ మొదలైన వారు శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# భూ భారతి రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పరిశీలించారు.






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 04 నివాస్ న్యూస్ ప్రతినిధి: రైతుల సమస్యలను పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెను వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించాలని, భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా బుధవారం మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులు ఏవిధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్ధేశిత కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యూమెంట్లను జతచేయాలని తెలియజే యాలన్నారు. ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవతీసుకొని అవసరమైన సలహాలు, సూచనలను అందించాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమం లోరెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయుబొడ్డు చింతలపల్లిలో దేవుళ్ల పండుగ.. ఊరంతా సందడే సందడి

**కలిసి కట్టుగా.. కోవెల పునర్మించారు..**
**కాకతీయుబొడ్డు చింతలపల్లిలో దేవుళ్ల పండుగ..**
**ఊరంతా సందడే సందడి...ల కాలంలో వైభవంగా పూజాధి కైంకర్యాలు**
**యుద్ధాల కారణంగా ధ్వంసమైన విగ్రహాలు..**
**గ్రామస్థులంతా ఏకమై ఆలయాల పునర్నిర్మాణం..**
**శుక్రవారం నుంచి మూడు రోజులు ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు**
**బొడ్డు చింతలపల్లిలో దేవుళ్ల పండుగ..**
**ఊరంతా సందడే సందడి...**






**వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి**

కాకతీయుల కాలంలో నిత్యం పూజాధి కైంకర్యాలు జరిగిన దేవాలయం అది.. రాజ్యాలు, రాజులు మారే తరుణంలో జరిగిన యుద్ధాల ఫలితంగా ధ్వంసమైన ఆ ఆలయం యొక్క చరిత్రను తెలుసుకున్నా ఆ గ్రామస్థులందరూ ఏకమై ఆ ఆలయాన్ని పునర్నిర్మించే బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. కాకతీయుల నిర్మాణ శైలి, ఆగమశాస్త్ర నియమాలు, స్థలపురాణ పద్దతులు అనుసరించి శివరామ క్షేత్రాన్ని నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధం చేశారు.. ఆ ఆలయమే వరంగల్ జిల్లా గీసుగొండ మండలం బొడ్డు చింతలపల్లిలో నిర్మించి ప్రారంభోత్సవ హంగులతో విరాజిల్లుతుంది.

రాచరిక కాలంలో యుద్ధాల ప్రభావం వల్ల ధ్వంసమై, చెల్లాచెదురుగా పడి ఉన్న విగ్రహాలను చూసిన బొడ్డు చింతలపల్లి గ్రామస్థులు ఆలయం యొక్క చరిత్రను గ్రామంలోని వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులంతా రాజకీయాలను అతీతంగా ఏకమై ఆలయం నిర్మాణానికి 2020లో శ్రీకారం చుట్టారు. గ్రామస్థులు అందరూ ఏకమై తలా ఇంతా విరాళాల రూపంలో సుమారు ఇప్పటివరకు రూ.అర కోటి వరకు సేకరించుకున్నారు. ఆలయ నిర్మాణం ప్రారంభించిన నాటి నుంచి ప్రారంభోత్సవ తంతు పూర్తయ్యేవరకు దాదాపు రూ.కోటిన్నర వరకు ఖర్చు అయినట్లు ఆలయ నిర్మాణ కర్తలు అయిన గ్రామస్థులు తెలిపారు. ఇందులో గ్రామస్థులు రూ.50 లక్షల వరకు ఇవ్వగా.. మిగిలిన రూ.కోటి దాతల సహకారంతో పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

ఆలయాల గురించి...

స్వయంభులింగంగా అవతరించిన ఈ ఆలయం కాకతీయుల భక్తికి తార్కాణంగా నిలిచింది. హిందూ ధర్మాన్ని పరిరక్షించిన కాకతీయుల శ్రద్ధకు నిదర్శనంగా చెన్నకేశవస్వామి ఆలయం ఉంది. శతాబ్ధాల చరిత్ర కలిగిన ఆంజనేయ స్వామి, త్రిశక్తి పీఠం అమ్మవారి ఆలయం గత చరిత్రను మనకు తెలిపే విధంగా ఉంది. ఈ ఆలయాలు శిథిలావస్థకు చేరడంతో ఇప్పుడు గ్రామస్థుల ఐక్యత, ఆర్థిక సహకారంతో పునర్నిర్మితమైనది.

కాకతీయుల శిల్పకళా అభిరుచికి ఏ మాత్రం తీసిపోకుండా ఆలయాలు పూర్వ వైభవం ఉండేలా ప్రతిష్ఠాచార్యులు, వేద పండితుల ఆధ్వర్యంలో పునః ప్రతిష్ఠ జరుగుందని గ్రామస్థులు తెలిపారు.

గ్రామస్తులు నిర్మించిన ఆలయాలు ఇవి..

పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయం, సీత సమేత రామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి ఆలయం, భద్రకాళి సమేత వీరభద్రస్వామి, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, నవగ్రహాలు, చెన్నకేశవస్వామి ఆలయాలను నిర్మించారు.

ఉత్సవాలు ఇలా..

మొదటి రోజు అనగా శుక్రవారం 06న మంగళవాయిద్యాలు, వేదపారాయణం, గణపతి పూజ, జలాధివాసం, ధ్వజారోహనం తదితర కార్యక్రమాలు ఉంటాయి.

రెండో రోజు అనగా శనివారం 07న వాస్తు హెూమం, రుద్ర హెూమం, శ్రీరామ హెూమం, క్షీరాధివాసము, బలిహరణతో కూడిన గ్రామ ప్రదక్షిణ, ధాన్యాధివాసం, వస్త్రాధివాసం తదితర కార్యక్రమాలు.

మూడో రోజు అనగా ఆదివారం 08న గవ్యాంత పూజలు, యంత్ర స్థాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన, ప్రాణప్రతిష్ట, మహాపూర్ణాహుతి, మహాకుంభాషేకం తదితర కార్యక్రమాలతో ఆలయాలు ప్రారంభించడం జరుగుతుందని దేవాలయ కమిటి నిర్వాహకులు తెలిపారు.

# గుర్తింపు ఉన్న కేంద్రాలలోని రైతులు కొనుగోలు చేయాలి జిల్లా కలెక్టర్ దివాకర్

**విత్తనాల నాణ్యత లేకున్నా అధిక ధరలకు అమ్మిన కఠిన చర్యలు**
**విత్తన ఎరువు పురుగుల మందుల డీలర్లకు శిక్షణ ములుగు జిల్లా కలెక్టర్**

**ములుగు నివాస్ న్యూస్ జూన్ 4**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయాలని వ్యాపారులు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విత్తనాలు అధిక ధరలకు కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ హెచ్చరించారు బుధవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టరేట్ అధ్యక్షతన వ్యవసాయ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని విత్తన ఎరువులు డీలర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు అందరూ ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని వ్యవసాయ శాఖ సూచనల మేరకు ఉత్తమ కొనుగోలు చేసి ప్రతి రైతుకు బిల్ ఇవ్వాలని సూచించారు ఆ బిల్లుపై నెంబర్ ఎక్స్ ఫైవ్ డేట్ రైతు పూర్తి వివరాలు రాయాలని విత్తన షాప్ యజమాని రైతు సంతకం తీసుకోవాలని ఆదేశించారు, నీకు పెళ్లిను పంట కాలం పూర్తయ్యే వరకు కూడా వద్ద భద్రపరుచుకోవాలని ప్రభుత్వ అనుమతి పొంది నా విత్తనాలను మాత్రమే అమ్మకాలు చేయాలని అదే విధంగా వరి పంటకు సంబంధించి కేఎన్ఎం 1638 ఎం టు యు 12 24 రకాలు అవుట్ టన్ను సరిగా రావడం లేదని నూక శాతం ఎక్కువగా వస్తున్న కారణ అట్టి రకాల సాగు చేసి విధంగా చూడాలని సూచించారు పోలీస్ వ్యవసాయ శాఖలతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని బృందాలు ములుగు జిల్లాలోని ప్రతి విత్తన షాపులను విధిగా తనిఖీ చేయాలని అకస్మిక దాడులునిర్వహించి ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు తమ దృష్టికి వస్తే. కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్ జి. డి ఎస్ పి ఎన్ రవీందర్ జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ టాస్క్ ఫోర్స్ . సి ఐ రమేష్ మండల వ్యవసాయ అధికారులు ఫర్టిలైజర్స్ ఫెర్టిలైజర్స్ అండ్ ఫెర్టిసైడ్స్ డీలర్స్ యజమానులు పాల్గొన్నారు

# పట్టణంలో పడకేసిన పారిశుద్ధ్యం

ఏలేశ్వరం: నగర పంచాయతీలో పారిశుధ్యం పడకేసింది. 20 వార్డులు ఉన్న ఏలేశ్వరం పేరుకే నగర పంచాయతి. నగర పంచాయతీగా గుర్తింపు పొందినా కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ఇళ్లలోంచి వచ్చే వ్యర్థ నీరు పోయేందుకు ఉన్న మురుగు కాలువలు పూడికతో నిండిపోయాయి. ప్రతి వార్డులోనూ మురుగు కాలువలు పూడికితో మూసిపోవడంతో మురుగునీరు ముందుకు పోయే పరిస్థితి కన్పించడం లేదు. కాలువల్లో పూడికను తొలగించకపోవడంతో పందులు దొర్లడంతో మురుగు కుంటలుగా మారిపోతున్నాయి. దీంతో దోమలు, ఈగలు పెరిగిపోయి ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పంచాయతీలోని 20 వార్డులో ఎక్కడ చూసినా మురుగు కాలువలు ఇలానే దర్శనమిస్తున్నాయి. వర్షం వస్తే చాలు మురికి నీరు రోడ్లపై పొంగిపొర్లుతుంది. ముఖ్యంగా చైతన్య నగర్, దిబ్బలపాలెం, మందులు కాలనీ, లింగవరం కాలనీ, వెంగళరావు కాలనీలను మురుగునీరు కమ్మేస్తుంది. మురుగునీరు రోడ్లపైకి రావడంతో ఆయా ప్రాంతాలు దుర్వాసనతో కంపుకడుతున్నాయి. పంచాయతీ అధికారులకు ఎన్ని దఫాలు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోతుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలో రోజు వారీ చేసే పారిశుధ్య పనులు సక్రమంగా చేయకపోవడంతో ఎక్కడ చెత్త అక్కడే అన్నట్లుగా పరిస్థితి నెలకుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని ప్రజలు కోరుతున్నారు.

# కులగణనపై కేంద్రం కీలక నిర్ణయం



న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి దేశవ్యాప్తంగా కులగణనపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. 2027, మార్చి 1వ తేదీ నుంచి ఈ కులగణన చేపట్టాలని కేంద్రం బుధవారం నిర్ణయించింది. అయితే ఈ కులగణనను రెండు దశలుగా చేయాలని భావిస్తోంది. దీనితోపాటు జనగణనను సైతం చేపట్టాలని చూస్తోంది. 2026, అక్టోబర్ 1వ తేదీ నుంచి తొలి దశ చేపట్టనుంది. ఈ దశలో జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలో చేపట్టనున్నారు. మంచు ప్రభావం ఉన్న ఈ ప్రాంతంలో తొలుత ఈ సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. 2027, మార్చి 1 వ తేదీ నుంచి రెండో దశలో దేశవ్యాప్తంగా కులగణన చేపట్టనున్నారు. అందుకు సంబంధించిన అధికారిక గెజిట్‌ను జూన్ 16వ తేదీన కేంద్రం విడుదల చేసే అవకాశం ఉందని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దేశంలో సామాజిక న్యాయం, సంక్షేమ విధనాలు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొనేందుకు ఈ కుల గణన చేపట్టాలని వాదన చాలా కాలంగా దేశంలో బలంగా వినిపిస్తోంది. అయితే కులగణనపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు తొలుత ప్రస్తావించారు. ఆ క్రమంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కర్ణాటక, తెలంగాణల్లో సైతం ఈ కులగణన సర్వేను నిర్వహించారు. దీంతో కేంద్రంపై ఈ కులగణన సర్వే అంశం తీవ్ర ఒత్తిడి వచ్చింది. అయితే ఈ కులగణనపై మోదీ ప్రభుత్వం తొలుత నిరాకరించింది. కానీ ఈ కులగణన దేశవ్యాప్తంగా నిర్వహించాలంటూ అన్ని రాజకీయ పార్టీలు కేంద్రంపై తీవ్ర ఒత్తిడి తీసుకు వచ్చాయి. ఈ నేపథ్యంలో కులగణన చేపట్టేందుకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. దీంతో జనగణన చేపట్టినప్పుడు కులగణన కూడా చేపట్టాలని ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో కేంద్రం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అసలు అయితే 2021లో జనగణన నిర్వహించాల్సి ఉంది. కానీ కరోనా విజృంభించడంతో.. ఆ సమయంలో ఈ జనగణన నిర్వహించలేదు. అయితే 2027లో జనగణనతోపాటు కులగణన సైతం నిర్వహించాలని కేంద్రం భావిస్తోంది. అదీకాక 2029లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నాటికే ఈ కులగణనతోపాటు జనగణన చేపట్టాలని చూస్తోంది. అలాగే నియోజకవర్గాల పునర్విభజన సైతం జరగనుంది. ఆ ముందే ఈ గణన చేపట్టేందుకు సన్నాహాలు చేస్తోంది.

# నన్ను జైల్లో వేశారని.. జగన్‌ను వేయాలంటే ఎలా.. కేబినెట్‌లో సీఎం చంద్రబాబు



అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి ఏపీ కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను జైల్లో పెట్టారని.. జగన్‌ను కూడా జైలులో పెడతామంటే ఎలా కుదురుతుంది.. అది కరెక్ట్ కాదు కదా' అని మంత్రులతో సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. 'జగన్ తప్పు చేశాడు కదా? మనం ఎందుకు చర్యలు తీసుకోకూడదు' అని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రశ్నించగా.. 'అతను తప్పులు చేసినట్లు రుజువులు ఉంటే చట్టానికి దొరికితే మనం చర్యలు తీసుకోవాలి. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి' ముఖ్యమంత్రి సూచించారు.

ఇది వరకు నేరస్థులు ప్రభుత్వానికి బయపడి వెళ్ళిపోయేవారని.. ఇప్పుడు మనం నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. గంజాయ్ బ్యాచ్ నేరాలు చేసిందని.. తప్పులు చేసి.. తిరిగి ప్రభుత్వంపైనే నెడుతున్నారని మండిపడ్డారు. ఈ ఏడాది మంత్రులు బాగా పనిచేశారని.. ఇంకా కష్టపడాలని.. ఈ ఏడాది ఏం చేశారనేది ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు. రాబోయే ఏడాదికి ప్లాన్ చేసుకోవాలన్నారు. సంక్షేమ కార్యక్రమాలు బాగా చేశామని, కానీ ఏం చేసినా జనాన్ని ఎంపవర్ చేయాలని మంత్రులకు తెలిపారు

పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేస్తుందన్నారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తోందని.. ఆలస్యం అయితే ప్రతీ ఏడాది వ్యయం పెరుగుతుందని అన్నారు. నిధుల సమీకరణ కూడా జరుగుతోందన్నారు. పోలవరం, బనకచర్లకు కేంద్రం, రాష్ట్రం, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, హైబ్రిడ్ అన్యూటీ మోడల్లో కూడా నిధులు వస్తాయని అన్నారు. క్వాంటం వ్యాలీని చేయాలని.. 2026 జనవరికి కార్యరూపం తీసుకురావాలని వెల్లడించారు. క్వాంటం వ్యాలీ బిల్డింగ్ డిజైన్స్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు చూపించాలని అధికారులకు సీఎం ఆదేశించారు.

ఈ నెల 15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా నిర్వహించాలని తెలిపారు. టూరిజం మంత్రి వెళ్లి సెలబ్రెటీలను ఆహ్వానించాలని.. తాను కూడా కొంత మందికి ఫోన్లు చేసి చెబుతానని సీఎం అన్నారు. 1983లో మహానాడుకు షర్ట్‌లు పసుపునీళ్లలో ముంచుకుని అటెండ్ అయ్యారని.. అప్పటి నుంచి మహానాడు నిర్వహిస్తున్నారన్నారు. వాతావరణం బాగా సహకరించిందని.. ఇది వరకు సమ్మర్‌లో అల్లాడిపోయామన్నారు. కానీ ఇప్పుడు వాతావరణం మంచిగా సహకరించిందని అన్నారు. ఈ సారి మహానాడు బాగా జరిగింది... కార్యకర్తలు కూడా బాగా వచ్చారని కేబినెట్ సమావేశంలో తెలిపారు.

సీఎంకు మంత్రుల అభినందనలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సీఎంకు మంత్రులు అభినందలు తెలిపారు. కూటమిలోని పక్షాల మధ్య సమన్వయం బాగా ఉందని సీఎం అన్నారు. పీ4కు సంబంధించి ప్రతి జిల్లాలో ఒక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గం వరకు వెళ్ళాలని మంత్రులకు సూచించారు. విజయ మాల్య లాంటి వాళ్ళు డబ్బులు తిని వెళ్ళిపోయారని.. రాజకీయ ముసుగులో ఉండి జగన్ నేరాలు చేస్తున్నారని విమర్శించారు. నేరస్థులను కూడా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు.

జగన్, మిథున్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందు జైలుకు వెళ్తారనే అంశంపై వైసీపీలో చర్చ జరుగుతోందన్నారు. తప్పులు చేసిన వారు ఎవరు కూడా తప్పించుకోకూడదని స్పష్టం చేశారు. చట్టం, న్యాయ ప్రకారం వెళ్ళాలని సీఎం తెలిపారు. నేరస్థుడు నేరం చేసి బయటకు వెళ్లిన తరువాత అతను ఏం చేస్తున్నాడనేది తెలుసుకోవాలన్నారు. ఆ సిస్టం వెంటనే అమలు చేయాలని చెప్పారు. నదుల అనుసంధానంపై కేంద్రం సానుకూలంగా ఉందంటూ సీఎం సంతోషం వ్యక్తం చేశారు. పోలవరం, బనకచర్లను చేపట్టి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలన్నారు. కేబినెట్‌లో యువగళం గురించి మంత్రి లోకేష్ ప్రస్తావిస్తూ.. యువగళం ప్రభుత్వానికి బ్రేక్ త్రూ అని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రావడానికి, అధికారాన్ని అనుభవించడానికి యువగళం పాత్ర కూడా ఉందని సీఎం అన్నారు. గత ఏడాది ఇదే రోజు మనం ఊహించని విజయం లభించిందన్నారు. ప్రజలు ఆశయాలకు, అంచనాలకు అనుగుణంగా పని చేయాలని ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు.

# పాక్‌కు ఏడీబీ 800 మిలియన్ డాలర్ల సాయం.. భారత్ తీవ్ర అభ్యంతరం



న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ వంటి దేశాలకు సాయం చేస్తే ముప్పు కొని తెచ్చుకున్నట్టేనని భారత్ చేసిన అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ దాయాది దేశానికి ఏషియన్ డవలప్‌మెంట్ బ్యాంకు భారీ ఆర్థిక ప్యాకేజీని ప్రకటించింది. 800 మిలియన్ డాలర్ల ఆర్థిక ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని ఆర్థిక మంత్రి సలహాదారు ఖుర్రం షాజాద్ సామాజిక మాధ్యమంలో ధ్రువీకరించారు. పాలసీ ఆధారిత లోన్ (పీబీఎల్) కింది 300 మిలియన్ డాలర్లు, ప్రోగ్రాం ఆధారిత గ్యారెంటీ (పీజీబీ) కింద 500 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయాన్ని ఏడీబీ మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు. పాక్‌కు ఆర్థిక ప్యాకేజీ విషయాన్ని ఫిలిప్పీన్‌లోని ఏడీబీ సైతం ఒక ప్రకటనలో ధ్రువీకరించింది. 'ఇంప్రూవ్డ్ రిసోర్స్ మొబిలైజేషన్ అండ్ యుటిలైజేషన్ రిఫార్మ్ ప్రోగ్రాం'లోని సబ్ ప్రోగ్రాం 2 కింద ఈ ఆర్థిక సాయం అందిస్తున్నట్టు చెప్పింది. పాకిస్థాన్ స్థూల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకోవడంలో గణనీయ ప్రగతి సాధించిందని పాక్ ఏడీబీ కంట్రీ డైరెక్టర్ ఎమ్మా ఫ్యాన్ తెలిపారు. విధానపరమైన, వ్యవస్థాపరమైన సంస్కరణలతో పబ్లిక్ ఫైనాన్స్ పటిష్టత, స్థిరమైన వృద్ధి సాధించేందుకు పాక్ కట్టుబడి ఉందని, దానికి ఈ ఆర్థిక ప్యాకేజీ బలం చేకూరుస్తుందని చెప్పారు. ఇందువల్ల పన్నుల విధానం మెరుగుపరచుకునేందుకు వీలుకలుగుతుందని, డిజిటలైజేషన్, ఇన్వెస్టిమెంట్ ఫెసిలిటేషన్, ప్రైవేటు రంగ అభివృద్ధిని ప్రమోట్ చేయడం వల్ల ఆర్థిక లోటు, ప్రభుత్వ రుణాల భారం తగ్గుతుందని అన్నారు.

భారత్ తీవ్ర అభ్యంతరం

కాగా, పాకిస్థాన్‌కు ఏడీబీ భారీ ఆర్థిక సాయంపై ఇండియా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మిలటరీ అవసరాల పేరుతో అభివృద్ధి నిధులను పాక్ దుర్వినియోగం చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఆర్థిక సంస్కరణలపై పాక్ చిత్తశుద్ధిని ప్రశ్నించింది. పాకిస్థాన్ జీడీపీలో పన్నుల వసూళ్లు గత కొంతకాలంగా తగ్గిపోయాయని తెలిపింది. పన్నుల వసూళ్లు 2018లో 13 శాతం ఉండగా, 2023 ఆర్థిక సంవత్సరానికి 9.2 శాతానికి పడిపోయాయని, ఇదే కాలానికి రక్షణ వ్యయాన్ని పాకిస్థాన్ గణనీయంగా పెంచుకుంటూ పోతోందని భారత్ వివరించింది.

# జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి పార్లమెంట్ వర్షాకాల సమావేశాల షెడ్యూల్ విడుదలైంది. జూలై 21 నుంచి ఆగస్టు 12 వరకు సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. మూడు నెలల విరామం తర్వాత ఉభయ సభలు ప్రారంభం అవుతున్నాయి. పార్లమెంట్, రాజ్యసభ ఉదయం 11 గంటలతో సమావేశాలు ప్రారంభం కానున్నాయి. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభమై ఏప్రిల్ 4న ముగిశాయి. అనంతరం ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఇక వర్షాకాల సమావేశాల్లో విధానపరమైన అంశాలు, పెండింగ్‌లో ఉన్న చట్టాలు, రాజకీయ పరిణామాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారతప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. అయితే ఈ పరిణామాలపై చర్చించేందుకు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్.. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. కానీ అందుకు కేంద్రం అంగీకరించలేదు. దీంతో ఈ అంశాలపై కేంద్రాన్ని ప్రతిపక్షం నిలదీసేందుకు సన్నద్ధమవుతోంది. అయితే అన్ని విషయాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కిరణ్ రిజిజు తెలిపారు. ఇదిలా ఉంటే ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు సభలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా పాకిస్థాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రక్షణ రంగం కోసం సప్లిమెంటరీ బడ్జెట్‌ను కూడా ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. భారీగా బడ్జెను రెట్టింపు చేసి రక్షణ రంగాన్ని మరింత ప్రోత్సహించాలని కేంద్రం అలోచిస్తునట్లు సమాచారం

# మనచుట్టూ గూఢచారులే! పాక్ ఐఎస్ఐకి ఇక్కడి నుంచే లీకులు

నెల రోజుల్లో 18 మంది అరెస్టు

పట్టుబడిన వారిలో యూట్యూబర్లు, జవాన్లు, ఉద్యోగులు, విద్యార్థులు, ఇంజినీర్లు

పాకిస్థాన్లోని పలు విభాగాలతో సంబంధాలు


పాక్ దౌత్య కార్యాలయంతో నేరుగా రిలేషన్స్

పెద్ద మొత్తంలో చేతులు మారిన డబ్బు

ఆర్థిక లావాదేవీలు, హనీట్రాప్ ప్రధాన కారణం

మరింతలోతుగా ఎంక్వైరీ చేస్తున్న ఎన్ఐఏ

భద్రతా లోపాలు నిజమేనన్న అమిత్ షా



న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి పాకిస్థాన్ గూఢచర్యం ఆనవాళ్లు దేశంలో ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. పాక్ ఐఎస్ఐకి గూఢచర్యం చేస్తూ.. భారత్‌కు సంబంధించిన కీలక సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలతో నెల రోజుల వ్యవధిలో దాదాపు 18 మందిని భారత నిఘా వర్గాలు అదుపులోకి తీసుకొన్నాయి. నిందితులు రాజస్థాన్, మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్, గుజరాత్, పంజాబ్ తదితర రాష్ట్రాలకు చెందినవారుగా పోలీసులు గుర్తించారు. యూట్యూబర్లు, సీఆర్పీఎఫ్ జవాన్, ప్రభుత్వాధికారి, మెకానికల్ ఇంజినీర్, స్టూడెంట్, మసీదు ఇమామ్, సెక్యూరిటీ గార్డు, వ్యాపారి, టెకీ, హెల్త్ వర్కర్, సిమ్ కార్డులు విక్రయించే వ్యక్తి ఇట్లా పలు రంగాలకు చెందిన వ్యక్తులు పాక్‌కు గూఢచారులుగా వ్యవహరించినట్టు అధికారులు ఎన్ఐఏ (నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ) అధికారులు గుర్తించారు.

డబ్బులు, హనీట్రాప్ కారణాలు..

డబ్బులకు ఆశపడి కొందరు, హనీట్రాప్‌లో పడి మరికొందరు.. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్‌కు చేరవేసినట్టు విచారణలో వారు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ముందు నుంచే ఈ గూఢచర్యం కొనసాగుతున్నదని, దాన్ని గుర్తించడంలో కేంద్రం వైఫల్యం చెందిందని నిపుణులు విమర్శిస్తున్నారు.

అరెస్టయిన గూఢచారులు వీళ్లే..

జ్యోతిమల్హోత్రా (యూట్యూబర్)

పాక్‌లో ఇంటెలిజెన్స్ అధికారులను కలిశారు. ఉగ్రదాడికి ముందు పహల్గాంలోనూ పర్యటించారు. ఉగ్రదాడి తర్వాత పాక్ హైకమిషన్ వద్ద కేక్ డెలివరీ చేసిన వ్యక్తితోనూ ముచ్చట్లు పెట్టారు. 12 టెరాబైట్ల డేటా పాక్‌కు చేర్చినట్టు అనుమానిస్తున్నారు.

మోతీరామ్ జాట్ (సీఆర్పీఎఫ్ జవాన్)

డబ్బులు తీసుకొని పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్స్ (పీఐవో)కు 2023 నుంచే కీలక సమాచారాన్ని చేరవేస్తున్నాడు.

రవీంద్ర వర్మ (మెకానికల్ ఇంజినీర్)

ముంబైలోని ఓ రక్షణ రంగ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. 2024 నుంచి భారత్‌కు చెందిన యుద్ధనౌకలు, సబ్‌మెరైన్ల సమాచారాన్ని స్కెచ్‌ల రూపంలో పాక్‌కు చేరవేశాడు.

సహదేవ్‌సింగ్ (హెల్త్ వర్కర్)

ఐఏఎఫ్, బీఎస్ఎఫ్ ఇన్‌ఫ్రాకు సంబంధించిన కీలక సమాచారాన్ని పాక్‌కు చేరవేశాడు. 2023 నుంచే ఈ కార్యకలాపాలు సాగుతున్నాయి.

దేవేందర్ సింగ్ (పీజీ స్టూడెంట్)

2024 నవంబర్‌లో పాక్‌లో పర్యటించాడు. అప్పుడే భారత సైన్యానికి సంబంధించిన కొన్ని ఫొటోలను పాక్‌కు చేరవేశాడు.

నౌమన్ (సెక్యూరిటీ గార్డు)

హర్యానా సరిహద్దుల్లోని భద్రతాదళాలకు సంబంధించిన సమాచారాన్ని పాక్‌కు చేరవేశాడు. ఐఎస్ఐకి మన సైన్యం కదలికలను ఎప్పటికప్పుడు తెలియచేశాడు. ఆర్మన్, తారిఫ్ అనే మరో ఇద్దరు కూడా ఇదే కేసులో అరెస్టయ్యారు.

షాకూర్ ఖాన్ (ప్రభుత్వాధికారి)

ఏడుసార్లు అనధికారికంగా పాక్‌లో పర్యటించాడు. మెయిల్, వాట్సాప్‌లో కొన్ని ఫైల్స్‌ను డిలీట్ చేశాడు. పాక్ నుంచి కొంత మొత్తంలో డబ్బులు ఈయన ఖాతాకు బదిలీ అయ్యాయి.

కాసీమ్ (సిమ్‌కార్డుల విక్రయదారి)

ఇండియన్ మొబైల్ సిమ్‌కార్డులను పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్స్ (పీఐవో)కు విక్రయించాడు. ఐఎస్ఐకి కీలక సమాచారమిచ్చాడు.

షాహ్‌జాద్ (బిజినెస్‌మ్యాన్)

పాక్‌లో పలుమార్లు పర్యటించాడు. అక్రమంగా సరుకును రవాణా చేశాడు. సైన్యానికి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్‌కు చేరవేశాడు.

ముర్తాజా అలీ (టెకీ)

మన దళాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని ఐఎస్ఐకి పంపించడానికి ఏకంగా ప్రత్యేకమైన యాప్‌ను తయారు చేశాడు. వీళ్లేకాకుండా యూపీలోని ఓ మసీదు ఇమామ్‌ను, పంజాబ్‌కు చెందిన గజాలా, యామిన్‌ను కూడా గూఢచర్యం కేసులో పోలీసులు అరెస్టు చేశారు.

జస్బీర్ సింగ్ (యూట్యూబర్)

సోషల్ మీడియాలో సంచలనాలు సృష్టిస్తూ లక్షలాది మంది ఫాలోవర్లను సంపాదించుకున్న ప్రముఖ యూట్యూబర్ గూఢచర్యం ఆరోపణలతో కటకటాల పాలయ్యాడు. పంజాబ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. యూట్యూబ్‌లో 11 లక్షల మంది (1.1 మిలియన్) సబ్‌స్క్రైబర్లు కలిగిన జస్బీర్ సింగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతనిపై గూఢచర్యం ఆరోపణలు నమోదయ్యాయి. పంజాబ్‌కు చెందిన జస్బీర్ సింగ్ తన యూట్యూబ్ ఛానల్ ద్వారా విశేష ప్రజాదరణ పొందాడు. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తూ గూఢచర్యానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై పంజాబ్ పోలీసులు జస్బీర్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

జ్యోతి మల్హోత్రాతో సంబంధాలు

గూఢచర్యం ఆరోపణలతో అరెస్ట్ అయిన జ్యోతి మల్హోత్రాతో జస్బీర్ సింగ్‌కు సంబంధాలున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. జస్బీర్ సింగ్ కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, ఎవరెవరితో సంబంధాలు కొనసాగిస్తున్నాడనే విషయాలపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు. భారీ సంఖ్యలో ఫాలోవర్లు ఉన్న ఒక యూట్యూబర్ ఇలా గూఢచర్యం ఆరోపణలతో అరెస్ట్ కావడం సోషల్ మీడియా వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. జస్బీర్ సింగ్ ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్నాడు. విచారణ పూర్తయితే మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

హరూన్ (తుక్కు వ్యాపారి) :

పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తున్నారన్న అనుమానంతో ఉత్తరప్రదేశ్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ బృందం ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొంది. ఢిల్లీలో తుక్కు వ్యాపారం చేసే మొహద్ హరూన్‌ను నోయిడాలో అదుపులోకి తీసుకొన్నారు. అతడికి పాకిస్థాన్ దౌత్య కార్యాలయంలోని ముజమ్మల్ హుస్సేన్‌తో సంబంధాలున్నట్లు గుర్తించారు. ఇతడు వీసా కోసం డబ్బులు, ఇతర సున్నిత సమాచారం చేరవేయడంతోపాటు.. తీవ్రవాద భావజాల వ్యాప్తికి పాల్పడుతున్నట్లు అనుమానం.

పాక్ దౌత్య సిబ్బందితో సంబంధాలు..

హరూన్‌కు పాక్ దౌత్య సిబ్బంది అయిన ముజమ్మిల్‌తో బలమైన సంబంధాలున్నాయని అధికారులు చెబుతున్నారు. వారు నిత్యం కాంటాక్ట్‌లో ఉన్నట్లు గుర్తించారు. హరూన్‌కు పాకిస్థాన్‌లో బంధుత్వాలు ఉండటంతో.. ముజమ్మిల్ వీసాలను ఇప్పించినట్లు అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇక హరూన్ పాక్ వీసాలు ఇప్పిస్తానంటూ పలువురి నుంచి డబ్బులు వసూలు చేసి వివిధ బ్యాంకు ఖతాల్లో జమ చేస్తున్నట్లు గుర్తించారు. ఆ సొమ్ములో కొంత కమిషన్ తీసుకొని.. ముజమ్మిల్ చెప్పిన వ్యక్తులకు మిగిలిన మొత్తం ఇచ్చేవాడు. అతడు పాక్ దౌత్య కార్యాలయంలో పనిచేస్తున్నట్లు తెలిసినా.. హరూన్ సహకరించాడని ఏటీఎస్ బృందం చెబుతోంది. దీంతో సున్నితమైన సమాచారం చేరవేసి ఉండొచ్చని సమాచారం. ఇటీవలే ప్రభుత్వం ముజమ్మిల్ హుస్సేన్‌ను అనుమానిత వ్యక్తిగా ప్రకటించిన భారత్.. అతడిని స్వదేశానికి తిరిగి పంపింది.

తుఫేల్ (వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం)

ఆదంపుర్, వారణాసీల్లో నిర్వహించిన ఆపరేషన్‌లో ఏటీఎస్ బృందం తుఫేల్ అనే మరో వ్యక్తిని అరెస్టు చేసింది. అతడు దేశ వ్యతిరేక వాట్సాప్ గ్రూప్‌లో చేరినట్లు గుర్తించారు. దీనిని పాకిస్థాన్‌లోని సంస్థలు నిర్వహిస్తున్నాయి. దీంతోపాటు అతడు సున్నితమైన సమాచారాన్ని పాకిస్థాన్‌కు అందించినట్లు గుర్తించారు. "తుఫేల్ పాకిస్థాన్‌లోని వ్యక్తులు, సంస్థలతో సంబంధాలు నెరుపుతున్నారు. పాక్‌లో నిషేధానికి గురైన తెహ్రీక్ ఎ లబ్బేక్ సంస్థ వ్యవస్థాపకుడు మౌలానా షాద్ రిజ్వీ వీడియోలను తరచూ షేర్ చేస్తున్నట్లు గుర్తించారు. గజ్వా ఎ హింద్‌కు సంబంధించిన కంటెంట్‌ను అతడు ప్రమోట్ చేస్తున్నాడు. భారత్‌లో షరియా చట్టం తీసుకురావడం వంటి అంశాలను ప్రచారం చేస్తున్నాడు.

దాదాపు 600 మందితో సంబందాలు..

వారణాసిలోని రాజ్‌ఘాట్, నమోఘాట్, జ్ఞానవాపీ మసీదు, వారణాసీ రైల్వేస్టేషన్, జామా మసీద్, ఎర్రకోట, నిజాముద్దీన్ ఫొటోలను పాక్ వ్యక్తులకు షేర్ చేశాడు" అని ఏటీఎస్ వెల్లడించింది. అతడికి పాకిస్థాన్‌లోని దాదాపు 600 మందితో సంబంధాలు ఉన్నాయి. ఇక ఫైసలాబాద్‌లోని నఫీస అనే మహిళతో కూడా అతడు సంభాషిస్తున్నాడు. ఆమె భర్త పాక్ ఆర్మీలో పనిచేస్తున్నాడు. ఈ రెండు కేసులపై వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రవీంద్ర వర్మ (గూఢచారి ఇంజినీర్ అరెస్ట్) :

రక్షణ సాంకేతిక సంస్థలో జూనియర్ ఇంజినీరుగా పని చేస్తున్న రవీంద్ర వర్మ (27)ను మహారాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయన పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తున్నట్లు కేసు నమోదు చేశారు. కోర్టు ఆయనను యాంటీ టెర్రరిజం స్కాడ్ కస్టడీకి అప్పగించింది. పోలీసుల కథనం ప్రకారం, థానేలోని కల్యాణికి చెందిన రవీంద్ర వర్మకు 2024లో ఫేస్‌బుక్ ద్వారా పాకిస్థాన్ ఏజెంట్లు పాయల్ శర్మ, ఇస్ప్రీత్‌లతో పరిచయమైంది. వారిద్దరూ తాము భారత్‌కు చెందినవారమని పరిచయం చేసుకున్నారు. ఓ ప్రాజెక్టు కోసం యుద్ధ నౌకల సమాచారం కావాలని వర్మను కోరారు. వర్మ వారి వలపు వలలో చిక్కుకున్నాడు. దక్షిణ ముంబైలోని నావల్ డాక్ యార్డుకు వెళ్లేందుకు, నౌకాదళ యుద్ధ నౌకలు, జలాంతర్గాముల్లో ప్రయాణించేందుకు ఆయనకు అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని ఆయన దుర్వినియోగం చేసి, యుద్ధ నౌకలతోపాటు జలాంతర్గాములకు సంబంధించిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని ఆ పాక్ ఏజెంట్లకు చేరవేశాడు. అందుకు బదులుగా వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బు పొందాడు.

# తెలంగాణ టెట్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, నివాస్ న్యూస్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) 2025 పరీక్షల షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. ఈ పరీక్షలు జూన్ 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా రెండు షిఫ్ట్‌ల్లో జరగనున్నాయి. పరీక్షలు రెండు పేపర్లుగా -పేపర్-1, పేపర్-2 విభజించబడ్డాయి. అభ్యర్థుల సౌలభ్యం కోసం జిల్లాల వారీగా పరీక్షల తేదీలు, సబ్జెక్టులు కేటాయించబడ్డాయి. పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఒక షిఫ్ట్, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు మరో షిఫ్ట్‌లో జరుగుతాయి. పేపర్-1ను రాయబోయే అభ్యర్థులు, ఐదో తరగతి వరకు బోధించాలనుకునే వారు కాగా, పేపర్-2ను రాయబోయే వారు ఆరో తరగతి పైగా బోధించాలనుకునే అభ్యర్థులు. పేపర్లు ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో ఉండగా, కొన్ని సబ్జెక్టులకు హిందీ, కన్నడ, తమిళం, ఉర్దూ, మరాఠీ, బెంగాలీ, సంస్కృతం మాధ్యమాలకూ అవకాశం కల్పించారు. జూన్ 18న ప్రారంభమయ్యే టెట్ పరీక్షలు మొదటగా మాథమెటిక్స్ /సైన్స్ (పేపర్-2) పరీక్షతో ప్రారంభమవుతాయి. వరుసగా 16 సెషన్లలో వివిధ సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించనున్నారు. చివరి రోజైన జూన్ 30న మైనారిటీ భాషల్లో పేపర్-2 మాథమెటిక్స్, సైన్స్ / సోషల్ స్టడీస్ పరీక్షలు జరగనున్నాయి. ప్రతి జిల్లాలోని కేంద్రాలను స్పష్టంగా పేర్కొంటూ, సంబంధిత సబ్జెక్టుల పరీక్షలు ఏ తేదీన జరిగేలా కేటాయించారో విద్యార్థులకు వెల్లడించారు. నల్గొండ, ఖమ్మం, హైదరాబాద్, వరంగల్, సిరిసిల్ల, మంచిర్యాల, ములుగు, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, జగిత్యాల, పటాన్‌చెరు, సంగారెడ్డి వంటి జిల్లాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు షెడ్యూల్‌లో తెలిపారు. ఈ షెడ్యూల్ ప్రకారం పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు తమ జిల్లాకు అనుగుణంగా తేదీలను గమనించి సన్నద్ధం కావాలని అధికారులు సూచించారు. త్వరలో హాల్‌టికెట్లు విడుదల కానుండగా, అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా వాటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పాఠశాల విద్యాశాఖ పేర్కొంది.

# ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు చెప్పిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్.





అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి వైసిపి జరుపుకోవాల్సింది వెన్నుపోటు దినం కాదని గొడ్డలిపోటుదినంజరుపుకోవాలన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలోభాష్యంప్రవీణ్ మాట్లాడుతూ .పెదకూరపాడునియోజకవర్గంలో సంవత్సరం కాలంలో 100కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేశామన్నారు.పోలవరం నుంచి రైల్వే ప్రాజెక్టు వర్క్, రాజధాని అభివృద్ధి కోసం 60వేల కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించామన్నారు.లి అభివృద్ధి సంక్షేమంతో జోడెద్దుల పాలనగా కూటమి విజయ పథంలో నడుస్తుందన్నారు.వైసీపీ పాలనలో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారిపోతే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్ల మరమ్మత్తులు చేసి ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందిస్తున్నామన్నారు.పెదకూరపాడు నియోజకవర్గంలో 30వేల ఎకరాలు రాజధాని కోసం రెండవ విడత భూ సమీకరణకు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పేదలకు వన్నుపోటు పొడిచిన ఘనత పులివెందుల ఎమ్మెల్యే జగన్ కే దక్కుతుందన్నారు.రౌడీషీటర్లను పరామర్శించేందుకు తెనాలి పర్యటనకు జగన్ వెళ్లడం సిగ్గుచేటన్నారు.5 సంవత్సరాల వైసీపీ అరాచక పాలనకు 2024 జూన్ 4వ తేదిన రాష్ట్రప్రజలుఅంతంపలికారన్నారు.11 సీట్లతో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ కు సిగ్గు రాలేదన్నారు.2019 ఎన్నికల ముందు మూడుముక్కల ఆటతో రాజధాని అమరావతిని విచ్ఛిన్నం చేయాలని చూసిన జగన్ కు రాష్ట్రంలో తిరిగే అర్హత లేదన్నారు.గత ఐదేళ్లలో మద్యం,ఇసుక పేరుతో అవినీతికి పాల్పడిన వారు శిక్షఅనుభవించకతప్పదన్నారు.ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా రానున్న రోజుల్లో అభివృద్ధి మరియు సంక్షేమం పరంగా మరింత నిబద్ధతతో పనిచేస్తామన్నారు.చంద్రబాబు విజన్ తో రాష్ట్రం అభివృద్ధి లోటు బడ్జెట్ లో కూడాదూసుకుపోతుందన్నారు.జగన్ చేసిన విధ్వంసం నుండి రక్షించి చంద్రబాబు గారు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించేలా అహర్నిశలుకృషిచేస్తున్నారన్నారు.చంద్రబాబు విజన్ తో రాజధాని అభివృద్ధి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వంటి ఐకానిక్ నిర్మాణాలను పూర్తి చేస్తున్నారన్నారు.రాష్ట్రం వైపు ప్రపంచ దేశాలు చూసే విధంగా అభివృద్ధి చేసే నాయకులు చంద్రబాబు మాత్రమేనని గుర్తించిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు.

ప్రజలు తరిమి కొట్టినా సిగ్గులేకుండా వైసిపి కూటమి ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలుపండుగ చేసుకుంటుంటుంటే జగన్ కడుపు మంటతోఆరోపణలుచేస్తున్నారన్నారు.జగన్ ను ఎన్నికల్లో ఓడించారని రాష్ట్రప్రజల

పైకక్షకట్టారన్నారు. వెన్నుపోటుకు మారు పేరైన జగన్ వెన్నుపోటు గురించి మాట్లాడడం విచిత్రంగా ఉందన్నారు వైసిపి చేస్తున్న సిగ్గుమాలిన పనులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# కావలిలో వెన్నుపోటు కార్యక్రమం అదుర్స్





కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి కావలి పట్టణంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నీరుగార్చి నందుకు నిరసనగా వెన్నుపోటు కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అదుర్స్ అన్న రీతిలో పాదయాత్ర జరిగింది రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గృహంలో 61 వ జన్మదినం పురస్కరించుకొని వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఆయనను శాలువాలతో బొకేలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు 61వ జన్మదినంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆయన అభిమానులు కార్యకర్తలు రక్తదానం శిబిరం నిర్వహించగా రామిరెడ్డి కూడా రక్తదానం చేయడం విశేషం ముసునూరు లో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఇంటి నుండి పాదయాత్ర ట్రంకు రోడ్లోని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేశారు అనంతరం కావలి ఆర్డిఓ కార్యాలయానికి చేరుకొని ఆర్డిఓ వంశీకృష్ణకు వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి శ్రీధర్ పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది వైఎస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయం



పుట్టపర్తి :నివాస్ న్యూస్ ప్రతినిధి జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడమే లక్ష్యమని అసిస్టెంట్ కమిషనర్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో బాల కార్మిక నిర్మూలన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన పోలీస్ శాఖ, విద్య, ఐసిడిఎస్, కార్మిక శాఖ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ టాస్క్‌ఫోర్స్ కమిటీలోని అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా మార్చాలన్నారు. 14 ఏళ్ల వయసులోపు ఉన్న బాల బాలికలు బడిలో ఉండాలే తప్ప బాల కార్మికులుగా ఉండరాదన్నారు. దుకాణాలు, హెూటళ్లలో విస్తృతంగా నిర్వహించి బాల కార్మికులను గుర్తించాలన్నారు. ఎక్కడ బాలలు కార్మికులుగా ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# జగన్‌ను మించిన వెన్నుపోటుదారుడు లేరు

బత్తలపల్లి : నివాస్ న్యూస్ ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డికి మించిన వెన్నుపోటు దారుడు మరెవరు ఉండరని టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. మంగళవారం బత్తలపల్లి మండల కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంతో క్రమశిక్షణగా ఉండాలన్నారు. ఎక్కడ ఇబ్బందులు కలిగించకుండా కూలీలకు పనులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే కచ్చితంగా ప్రభుత్వం వైపు నుంచి చర్యలు ఉంటాయన్నారు. మరోవైపు వైసీపీ నాయకులు వెన్నుపోటు దినమంటూ చేపట్టిన కార్యక్రమంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత బాబాయికి గొడ్డలి పోటు వేసి కుటుంబం నుంచే వెన్నుపోటును ప్రారంభించారని ఆరోపించారు. సొంత చెల్లికి, తల్లికి న్యాయం చేయకుండా తన స్వార్థాన్ని చూసుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అంటూ విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడిచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారన్నారు. నమ్మి ఓట్లు వేసిన ప్రజలను ఐదేళ్లపాటు మోసం చేసి దగా చేసిన జగన్ రెడ్డికి ఇప్పుడు మాట్లాడే అర్హత కూడా లేదని శ్రీరామ్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడుతూ ఓవైపు అభివృద్ధి.. ఇంకోవైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ ఏడాది కాలంలోనే 70శాతం హామీలు నెరవేర్చి.. ప్రజలకు ఒక మంచి పాలన అందిస్తుంటే.. దొంగే దొంగ ఉన్నట్టుగా వైసిపి వెన్నుపోటు దినం కార్యక్రమాలు నిర్వహిస్తోందని శ్రీరామ్ ఎద్దేవా చేశారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్న వైసిపికి రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి నాగభూషణ, ముల్లగురి అయ్యప్ప, సురేంద్ర నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# అందాల రాశి ఇన్ని ఆఫర్లు వద్దనుకుందా..?



ఢిల్లీ భామ రాశి ఖన్నా కెరీర్ మొదలు పెట్టింది హిందీ సినిమాలతోనే అయినా ఆమెని ఆదరించింది మాత్రం సౌత్ ఆడియన్స్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ ఆమెను హీరోయిన్ గా గుర్తింపు ఇచ్చారు. మనం సినిమాలో ఏదో ఒక చిన్న పాత్ర చేసిన ఆమెను అవసరాల శ్రీనివాస్ ఊహలు గుసగుసలాడే సినిమాలో హీరోయిన్ గా చేశాడు. అంతకుముందే మద్రాస్ కేఫ్ సినిమాలో నటించింది రాశి ఖన్నా. కెరీర్ లో ఏ సినిమా సక్సెస్ అవుతుందో ఏ సినిమా ఫెయిల్ అవుతుందో చెప్పడం కష్టం.అయితే ముందు జడ్జ్ చేసి కొన్ని సినిమాల్లో తన పాత్ర నచ్చక చేయనని చెప్పేసిందట రాశి ఖన్నా. విచిత్రం ఏంటంటే అందులో చాలా సినిమాలు హిట్ అయినవి ఉండటమే.. రాశి ఖన్నా వదిలేసిన సినిమాలు కొన్ని హిట్ గా నిలిచాయి. అందులో మారుతి డైరెక్షన్ లో వచ్చిన మహానుభావుడు. శర్వానంద్ హీరోగా చేసిన ఈ సినిమాలో రాశి ఖన్నా పాత్ర నచ్చక సినిమా చేయనందట ఆ ఛాన్స్ మెహ్రీన్ కి వెళ్లింది. ఆమె ఖాతాలో ఒక మంచి హిట్ నిలిచింది. ఇదే కాదు %ఖీ%2 సినిమాలో హనీ పాత్రకి కూడా ముందు రాశి ఖన్నానే అనుకున్నాడట డైరెక్టర్ అనీల్ రావిపుడి. కానీ రాశికి ఆ క్యారెక్టర్ కూడా నచ్చలేదట. అలా అమ్మడు ఆ ఛాన్స్ కూడా వదులుకుంది. రాశి ఖన్నా మిస్ చేసుకున్న సూపర్ హిట్ సినిమాల్లో ఒకటి గీతా గోవిందం. విజయ్ దేవరకొండ రష్మిక జంటగా నటించిన ఆ సినిమా 100 కోట్లని కలెక్ట్ చేసింది. ఆ సినిమాలో రష్మికకు ముందు రాశికి ఆఫర్ వచ్చిందట. కానీ ఆమె వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల గీతా గోవిందం మిస్ చేసుకుందట. అలా రష్మికకు ఓ సూపర్ హిట్ దొరికేసింది. బెల్లంకొండ శ్రీనివాస్ రాక్షసుడు సినిమాలో కూడా అనుపమకు ముందు ఆఫర్ రాశికే రాగా ఆమె ఏవో కారణాల వల్ల కాదన్నదని తెలుస్తుంది. మజిలీ సినిమాలో దివ్యాన్ష కౌశిక్ నటించిన పాత్రకు రాశి ఖన్నాని అడిగారట. కానీ ఆ పాత్ర రాశి ఖన్నా చేయనని చెప్పిందట. తమిళంలో శింబు హీరోగా చేసిన మానాడులో హీరోయిన్ గా కూడా ఆమె ఛాన్స్ మిస్ చేసుకుంది.

# అందరూ నా పనైపోయిందనుకున్నారు: సేతుపతి



విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లావులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ సేతుపతి మహారాజా సినిమాకు ముందు హీరోగా చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొడుతూనే వచ్చాయి. విడుదల1, విడుదల2కు పేరైతే వచ్చింది కానీ కమర్షియల్ గా మాత్రం ఆ రెండు సినిమాలు పెద్దగా సక్సెస్ అవలేదు. కానీ సేతుపతి విలన్ గా చేసిన సినిమాలు మాత్రం మంచి ఆదరణ పొందాయి. విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లావులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. అలాంటి టైమ్ లో సేతుపతి కెరీర్ లో 50వ సినిమాగా వచ్చిన మహారాజా సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సేతుపతి కెరీర్ లోనే మహారాజా మైల్ స్టోన్ మూవీ అయిపోయింది. కెరీర్ ముగిసిందనే టైమ్ కు మహారాజా సినిమా తనను మళ్లీ నిలబెట్టిందని రీసెంట్ గా సేతుపతి ఓ వేడుకలో తెలిపారు. స్టార్ బోల్డ్ ట్రీట్ ఓ అవార్డు ఫంక్షన్ లో మహారాజా మూవీకి బెస్ట్ యాక్టర్ అవార్డు రాగా, అవార్డు తీసుకున్న తర్వాత సేతుపతి ఈ మూవీ గురించి మాట్లాడి తన సంతోషాన్ని పంచుకున్నారు. 2-3 ఏళ్లుగా తన నుంచి వచ్చిన సినిమాలేవీ బాగా ఆడలేదని, సరైన టైమ్ లో వచ్చిన మహారాజా తనను నిజంగానే మహారాజాను చేసిందని, ఈ మూవీకి ఇన్ని ప్రశంసలొస్తాయని ఊహించలేదని, చైనాలో ఎక్కువ కలెక్షన్స్ సాధించిన చిత్రంగా మహారాజా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమాలో ఎలాంటి సాంగ్స్, అనవసరమైన ఫైట్స్ లేకుండా కేవలం కథతోనే మహారాజా సినిమాను నడిపించాడు డైరెక్టర్ నిథిలన్. కథతో పాటూ సేతుపతి తన నటన, స్క్రీన్ ప్రెజెన్స్ తో సినిమాను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లాడు. తమిళంలోనే కాకుండా తెలుగులో కూడా మహారాజా సినిమాకు మంచి కలెక్షన్లు వచ్చాయి. ఇదిలా ఉంటే విజయ్ సేతుపతి మహారాజా తర్వాత కథల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. వచ్చిన కథలన్నీ ఒప్పుకోకుండా, బాగా నచ్చిన కథల్ని మాత్రమే సెలెక్ట్ చేసుకుంటున్నారు. కథ బాగుండి తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న సినిమాల్నే ఎంచుకుని వాటిని మాత్రమే చేయాలని సేతుపతి నిర్ణయించుకున్నారట. ఇక మీదట రెగ్యులర్ గా ఉండే విలన్ పాత్రలకు కూడా సేతుపతి నో చెప్తాడని అంటున్నారు.

# శ్రీలీల మళ్లీ పుంజుకుంటుందిగా..!



కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల మాస్ మహరాజ్ రవితేజ ధమాకాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమా తర్వాత అమ్మడు వరుస సినిమా ఛాన్స్ లు అందుకుంది. ఐతే చేయడానికి అరడజను సినిమాల దాకా చేసినా అందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం తప్ప మిగతా సినిమాలన్నీ కూడా డిజప్పాయింట్ చేశాయి. కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. స్టార్ బోల్డ్ ట్రీట్ ప్రస్తుతం రవితేజతో మాస్ జాతర సినిమా చేస్తున్న శ్రీలీల నితిన్ రాబిన్ హుడ్ తో ఈ మంత్ ఎండ్ రాబోతుంది. ఈ సినిమాలతో పాటుగా అమ్మడు లేటెస్ట్ గా మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. ఇప్పటికే తెలుగుతో పాటు హిందీలో కార్తీక్ ఆర్యన్ తో ఒక సినిమా చేస్తుంది అమ్మడు. కోలీవుడ్ లో కూడా శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో అవకాశం దక్కించుకుంది. వీటితో పాటు మళ్లీ తెలుగు స్టార్ ఛాన్స్ లు వరుస కడుతున్నాయి. ఈ సినిమాలతో మళ్లీ శ్రీలీల పుంజుకుంటుందని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ సినిమాలకు అడ్వాంటేజ్ అవుతుంది. ఆమె ఉంటే మ్యూజిక్ అదిరిపోతుంది.

## నివాస్ న్యూస్ సినిమా

# ఇస్మార్ట్ బ్యూటీ.. ఇచ్చి పడేస్తుంది..!



గ్లామర్ ఫీల్డ్ లో గెలవాలంటే వారికి తోచినట్టు కాదు ప్రేక్షకులకు నచ్చినట్టు ఉండాల్సి ఉంటుంది. ఎప్పుడూ కేవలం నటనతోనే ఆదరిస్తానంటే ఒప్పుకోరు హీరోయిన్ అన్నాక గ్లామర్ యాంగిల్ కూడా చూపించాల్సిందే. ఇప్పుడొస్తున్న భామల్లో అలా ఫిక్స్ అయి వచ్చే వారే ఎక్కువమంది ఉన్నారు. వారిలో ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఒకరు. సుధీర్ బాబు సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నభా మొదటి సినిమాతోనే తనలో నటిని పరిచయం చేసి మెప్పించింది. ఇక పూరీ చేతిలో పడ్డాక అమ్మడి ఫేట్ మారిపోయింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఊర మాస్ పాత్రలో నభా నటేష్ అదరగొట్టేసింది. ఆ సినిమాతో నభాకి రావాల్సిన క్రేజ్ వచ్చేసింది. అయితే అలా వచ్చిన ఆ పాపులారిటీని అమ్మడు సరిగా వాడుకోలేకపోయింది. యువ హీరోలతో సినిమాలైతే చేస్తుంది కానీ కథల సెలక్షన్స్ కుదరక అమ్మడు కెరీర్ లో డీలా పడ్డది. నితిన్ మాస్ట్రో తర్వాత చేతిలో సినిమాలేవి లేకపోయినా సోషల్ మీడియాలో రకరకాల ఫోటో షూట్స్ తో మెప్పిస్తుంది నభా నటేష్. క్రిస్ మస్ సందర్భంగా నభా నటేష్ మరోసారి తన లేటెస్ట్ ఫోటో షూట్ తో రెచ్చిపోయింది. తొడల అందాలు కనిపించేలా అమ్మడు చేస్తున్న ఈ గ్లామర్ షో సోషల్ మీడియాలో అమ్మడి మైలేజ్ కి మంచి హైప్ ఇస్తున్నాయని చెప్పొచ్చు.